

# చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



### సింగపూర్‌నుంచి విశ్వసనీయ సహకారం
- సీఎం చంద్రబాబు ఆకాంక్ష
- పర్యటనకు బయలుదేరుతూ ట్వీట్

2

# బ్రాండ్ ఏపీకి ప్రపంచ ఖ్యాతి!



రాష్ట్రాభివృద్ధికి పెట్టుబడులు.. రాష్ట్ర యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశలపైనే ఫోకస్ పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు-ఆరు రోజుల సింగపూర్ పర్యటనకు బయలుదేరారు. సింగపూర్‌లో అడుగుపెట్టిన తొలిగంట నుంచే కార్యక్రమాలు నిర్దేశించుకున్న చంద్రబాబు.. ఏపీ నిరుద్యోగ యువతకు భారత్‌తోపాటు వివిధ దేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించడంపై ప్రవాసాంధ్రులతో చర్చించనున్నారు. అలాగే, ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం కల్పించడం.. ఏపీనుంచి ఎగుమతులు పెంపునకు ఎన్నారైల ద్వారా అవసరమైన ప్రణాళికల అమలు, నైపుణ్యాభివృద్ధి కల్పన ద్వారా యువతకు ఉద్యోగావకాశాల కల్పనవంటి అంశాలపై తెలుగు డయాస్పోరా సమావేశంలో చర్చిస్తారు. సీఎం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జీరో పావర్టీ మిషన్‌లో భాగమైన పీ-4లో తెలుగు పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలను 'మార్గదర్శు'లను చేయనున్నారు. వైసీపీ వైఫల్య పాలన కారణంగా సింగపూర్ ప్రభుత్వంతో దెబ్బతిన్న వాణిజ్య, మౌలికసదుపాయాల కల్పన సంబంధాలను పునరుద్ధరించడంపై చంద్రబాబు బృందం ప్రధానంగా దృష్టి కేంద్రీకరించనుంది.

- పెట్టుబడులు, బ్రాండ్ ప్రమోషనే లక్ష్యంగా సింగపూర్‌కు చంద్రబాబు
- తొలిరోజు తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి హాజరు
- భారత హైకమిషనర్ సహా సింగపూర్ పారిశ్రామిక ప్రతినిధులతో భేటీ
- 5 రోజులు... 29 కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం బృందం

2

## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు ప్రమాణస్వీకారం




పనాజీ (చైతన్యరథం): గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాధే శనివారం ఉదయం 11.30 గంటలకు అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. గోవా రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్లో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రివర్గ సభ్యులు, కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు, ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఏపీ మంత్రులు నారా లోకేష్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు పలువురు టీడీపీ ఎంపీలు, ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై అశోక్ గజపతిరాజుకు అభినందనలు తెలిపారు.

### గవర్నర్ హోదాకు వన్నె తెస్తారు
- సీఎం చంద్రబాబు అభినందనలు

2

### హాజరై శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేష్

3

## రోడ్డు ప్రమాదంలో
# ఇద్దరు డీఎస్పీలు దుర్మరణం
*సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సంతాపం*




చౌటుప్పల్/అమరావతి (చైతన్యరథం): తెలంగాణలోని యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ఖైతాపూర్ వద్ద కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు డీఎస్పీలు చక్రధర్రావు(57), శాంతారావు(54) మృతిచెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. శుక్రవారం రాత్రి విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న స్కార్పియో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి.. రోడ్డు అవతలివైపు పడింది. అటుగా వస్తున్న లారీ.. స్కార్పియోను ఢీకొట్టడంతో వాహనం ముందు భాగం నుజ్జునుజ్జయింది. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని వాహనంలో ఇరుక్కుపోయిన మృత దేహాలను బయటకు తీశారు. ప్రమాదంలో ఏఎస్పీ కోకా రామ్ ప్రసాద్, డ్రైవర్ నర్సింగరావుకు తీవ్ర గాయాలయ్యాయి. నర్సింగరావును ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అదనపు ఎస్పీ రామప్రసాద్‌కు పక్కటెముకలు, కాలు ఫ్రాక్చర్ అయింది. నర్సింగరావు భుజం ఫ్రాక్చర్ అయిందని, ఇద్దరికీ ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. డ్రైవర్ పక్కన కూర్చుని సీట్ బెల్ట్ పెట్టుకోవడంతో రామప్రసాద్‌కు ప్రాణాపాయం తప్పింది. విధినిర్వహణలో భాగంగా విజయవాడ నుంచి హైదరాబాద్ వస్తుండగా ప్రమాదం జరిగింది.

### సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి

తెలంగాణలోని యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ఖైతాపురం రోడ్డు ప్రమాదంలో రాష్ట్రానికి చెందిన ఇంటిలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్ డీఎస్పీలు చక్రధర్ రావు, శాంతారావులు మృతిచెందడం దురదృష్టకరమని సీఎం చంద్రబాబు నాయుడు, విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్టు పెడుతూ.. విధుల్లో భాగంగా విజయవాడనుంచి హైదరాబాద్ వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకోవడం బాధాకరం అన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు.

ఈ ఘటనపై మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు.

## సైనిక విజయాలే మనకు స్ఫూర్తి
కార్గిల్ విజయ్ దివస్‌పై సీఎం చంద్రబాబు ట్వీట్

2

## కడుపుమంటతోనే
# నీలి మీడియా తప్పుడురాతలు

- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపాటు
- కూటమి ప్రభుత్వంలో సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో సౌకర్యాలకు పెద్దపీట
- విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత
- ఏడాదిలోనే రూ.143 కోట్లతో హాస్టళ్లకు మరమ్మతులు
- రూ. 100 కోట్లతో నూతన హాస్టళ్ల నిర్మాణం
- వైసీపీ హయాంలో కనీస సౌకర్యాలూ కరువే



4

## తప్పుడు రాతలు మానుకోకుంటే రాజకీయ సమాధే

- జగన్‌కు మంత్రి సవిత హెచ్చరిక
- ఐదేళ్ల పాలనలో సంక్షేమ హాస్టళ్లను గాలికొదిలేసి నేడు మొసలికన్నీళ్లు
- కూటమి పాలనలో హాస్టళ్లలో వసతులపై ప్రత్యేక శ్రద్ధ




4


## విజయవాడ డ్రైనేజీ సమస్యకు
## వచ్చే వర్షాకాలానికి శాశ్వత పరిష్కారం
- మంత్రి నారాయణ స్పష్టీకరణ

5



# బ్రాండ్ ఏపీకి ప్రపంచ ఖ్యాతి!

- పెట్టుబడులు, బ్రాండ్ ప్రమోషనే లక్ష్యంగా సింగపూర్‌కు చంద్రబాబు
- తొలిరోజు తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి హాజరు
- భారత హైకమిషనర్ సహా సింగపూర్ పారిశ్రామిక ప్రతినిధులతో భేటీ
- 5 రోజులు... 29 కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం బృందం



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడం, బ్రాండ్ ఏపీ ప్రమోషన్ లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు బృందం సింగపూర్‌లో పర్యటించనుంది. శనివారం రాత్రి 11.15 గంటలకు హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు ప్రయాణమవుతున్న సీఎం... జూలై 27 ఉదయం 6:25కి సింగపూర్ చాంఘీ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు. ఐదు రోజులపాటు సింగపూర్‌లో ఆ దేశానికి చెందిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. అలాగే వివిధ ప్రాంతాలను సందర్శించనున్నారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు సింగపూర్‌లో పర్యటించనున్నారు. 27 ఉదయం 6 గంటలకు సింగపూర్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్న సీఎం చంద్రబాబు బృందం... పర్యటనలో తొలి రోజు మధ్యాహ్నం 2:00 గంటలకు ఓవిస్ ఆడిటోరియంలో జరిగే తెలుగు డయాస్పోరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో పాల్గొంటారు. సమావేశానికి సింగపూర్‌తో పాటు మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్ తదితర దేశాలనుంచి తెలుగు పారిశ్రామికవేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడుదారులు, ఉద్యోగులు హాజరవుతారు. ఏపీ ఎన్నార్టీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న 'తెలుగు డయాస్పోరా'కు దాదాపు 1,500మంది ప్రతినిధులు హాజరు కానున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నిరుద్యోగ యువతకు భారత్‌తో పాటు వివిధ దేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించడంపై సమావేశంలో చర్చించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులను ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం వహించేలా చేయటం, ఏపీనుంచి ఎగుమతులు పెంచడానికి ఎన్నారైల ద్వారా అవసరమైన ప్రణాళికలు అమలు, నైపుణ్యాభివృద్ధి కల్పన ద్వారా యువతకు ఉద్యోగావకాశాల కల్పనవంటి అంశాలపై తెలుగు డయాస్పోరా సమావేశం దృష్టి సారించనుంది. అలాగే తెలుగు డయాస్పోరా వేదికనుంచి జీరో పావర్టీ మిషన్‌లో భాగమైన పీ-4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలుగు పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలను సీఎం చంద్రబాబు కోరనున్నారు.

### తొలిగంటనుంచే పారిశ్రామికవేత్తలతో భేటీ

సింగపూర్‌కు చేరుకున్న అనంతరం తొలి గంటనుంచే ముఖ్యమంత్రి వివిధ పారిశ్రామికవేత్తలు, సింగపూర్‌లో భారత హై కమిషనర్‌లతో వరుసగా భేటీ కానున్నారు. విమానాశ్రయం నుంచి బస చేసే హోటల్‌కు చేరుకున్న అనంతరం ముఖ్యమంత్రి సింగపూర్‌లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో భేటీ అవుతారు. అనంతరం 11:30కు సింగపూర్‌లోని ప్రముఖ సంస్థ సుర్బనా జురాంగ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు ఎవర్‌సెండాయ్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ తన్ శ్రీ డాటో ఏకె నాథన్‌తో పెట్టుబడుల అంశంపై చర్చించనున్నారు. సాయంత్రం భారత హైకమిషనర్ నివాసంలో విందు సమావేశానికి ముఖ్యమంత్రి హాజరవుతారు.

### పోర్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అధ్యయనం

పర్యటనలో రెండో రోజు జూలై 28న సింగపూర్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. నగరాలు, పట్టణ ప్రాంతాల్లో సుస్థిరాభివృద్ధి ప్రణాళికలపై అధ్యయనం కోసం సింగూర్‌లోని బిడదారి ఎస్టేట్‌ను ముఖ్యమంత్రి బృందం సందర్శించనుంది. సస్టైనబుల్ అర్బన్ డెవలప్‌మెంట్‌పై నిర్వహించే రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులోనూ సీఎం బృందం పాల్గోనుంది. యువతకు క్రీడలపై ఆసక్తి కలిగించేలా సింగపూర్ నిర్మించిన స్పోర్ట్స్ స్కూల్‌ను కూడా ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు సందర్శించనున్నారు. పోర్ట్ ఆధారిత పారిశ్రామికీకరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పోర్టు ఆధారిత ఎకో సిస్టం తదితర అంశాలనూ పరిశీలించేందుకు సీఎం చంద్రబాబు బృందం టువాస్ పోర్టులో పర్యటించనుంది. పెట్టుబడిదారులతో నెట్‌వర్కింగ్ కోసం ఆంధ్రప్రదేశ్ -సింగపూర్ బిజినెస్ ఫోరం నిర్వహించే రోడ్‌షో కార్యక్రమంలోనూ ముఖ్యమంత్రి పాల్గొంటారు.

### సింగపూర్ బిజినెస్ లీడర్లతో భేటీలు

ముఖ్యమంత్రి బృందం జూలై 29న ఏఐ సింగపూర్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, కేప్పెల్, జీఐసీలాంటి ప్రముఖ సంస్థలతో వరుసగా భేటీ కానుంది. ఐటీ, ఫిన్‌టెక్ బిజినెస్ రౌండ టేబుల్‌లో 10కి పైగా అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమై చర్చలు జరుపనున్నారు. అనంతరం సింగపూర్ దేశ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ కానున్నారు. అలాగే సింగపూర్ మాజీ ప్రధాన మంత్రి లీ హ్సియన్ లూంగ్‌తో సమావేశమవుతారు. సింగపూర్‌లోని జురాంగ్ పెట్రోకెమికల్ ఐలాండ్ సందర్శించి పారిశ్రామిక అభివృద్ధి మోడల్‌పై అధ్యయనం చేస్తారు. అలాగే సింగపూర్‌లోని ప్రముఖ కంపెనీల సీఈఓల రౌండ్ టేబుల్ సమావేశంలో పోర్టులు, మౌలిక సదుపాయాలపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు.

### రాష్ట్రంలో పెట్టుబడుల కోసం చర్చలు, సమావేశాలు

నాలుగో రోజు పర్యటనలో భాగంగా జూలై 30న సీఎం కేపిటా ల్యాండ్, సుమితోమో మిట్సుయి బ్యాంక్, టెమసెక్ సంస్థలతో సమావేశమవుతారు. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో సీఎం భేటీ కానున్నారు. జూలై 31న సింగపూర్ హోం మంత్రి కె షణ్ముగంతోపాటు స్థానిక ప్రతినిధులతో సమావేశం కానున్న సీఎం.. అదేరోజు రాత్రి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతారు.

### ఐదు రోజుల పర్యటన... 29 కార్యక్రమాలు

ఐదు రోజుల సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు మొత్తం 29 కార్యక్రమాలకు హాజరు కానున్నారు. అందులో 6 ప్రభుత్వ భేటీలు, 14 వన్-టు-వన్ సమావేశాలు. 4 సందర్శనలు, 3 రౌండ్ టేబుల్ సమావేశాలు, 2 డయాస్పోరా, రోడ్‌షో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా ఐటీ, పరిశ్రమలు, అర్బన్ డెవలప్‌మెంట్, క్రీడలు, నౌకాశ్రయాలు, ఫిన్‌టెక్ రంగాల్లో అనేక అంతర్జాతీయ భాగస్వామ్య అవకాశాలపై ముఖ్యమంత్రి చర్చలు జరుపుతారు. ఈ పర్యటన రాష్ట్రానికి అంతర్జాతీయ పెట్టుబడుల రాకకు గేట్‌వేగా నిలవనుంది. క్రీడారంగం అభివృద్ధి, పోర్ట్ ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి ముందడుగు పడనుంది.

---

## గవర్నర్ హోదాకు గజపతిరాజు వన్నె తేగలరు

**అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు నాయుడు**

అమరావతి (చైతన్య రథం): గోవా కొత్త గవర్నర్‌గా శనివారం ప్రమాణ స్వీకారం చేసిన పూసపాటి అశోక్ గజపతిరాజుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గౌరవపూర్వక అభినందనలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. 'నేడు గోవా రాష్ట్ర గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గజపతిరాజుకు హృదయపూర్వక శుభాభినందనలు. ఏ పదవి చేపట్టినా హుందాగా, ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించే అశోక్‌గజపతి రాజు, గవర్నర్‌గా కొత్త బాధ్యతలనూ అంతే అంకితభావంతో, నిష్పక్షపాతంగా నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## సింగపూర్‌నుంచి విశ్వసనీయ సహకారాన్ని ఆకాంక్షిస్తున్నా

**పర్యటనకు బయలుదేరుతూ సీఎం చంద్రబాబు ట్వీట్**

అమరావతి (చైతన్య రథం): ఆంధ్ర రాష్ట్ర వృద్ధిలో అత్యంత విలువైన భాగస్వాములలో సింగపూర్ ఒకటని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధి ప్రయాణంలో సింగపూర్ నుంచ విశ్వసనీయ సహకారాన్ని ఆకాంక్షిస్తున్నానని ఉద్ఘాటించారు. పెట్టుబడుల సాధనే లక్ష్యంగా మంత్రుల బృందంతో కలిసి శనివారం రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు బయలు దేరిన సీఎం చంద్రబాబు -ఈమేరకు రాష్ట్ర ప్రజలకు ట్వీట్ చేశారు. 'శక్తివంతమైన తెలుగు సమాజానికి నిలయంగావున్న సింగపూర్‌కు ఈ రాత్రి బయలుదేరుతున్నాను. మంత్రులు, పరిశ్రమల నాయకులు, తెలుగు ప్రవాసుల సభ్యులను ఆదివారం కలవడానికి ఉత్సాహంగా ఎదురు చూస్తున్నా. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో సింగపూర్ కీలక భాగస్వామి. ఆసియాలో అత్యంత అభివృద్ధి చెందిన, భవిష్యత్తును చూసే ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా, ఇది లోతైన సహకారానికి విలువైన అవకాశాలను అందిస్తుంది. ఈ సందర్భం మా విశ్వసనీయ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి, ప్రపంచ వేదికపై బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌ను ప్రోత్సహించడానికి, కొత్త ప్రగతిశీల విధానాలను ప్రదర్శించడానికి, సమ్మిళిత వృద్ధికి శాశ్వత సహకారాలను నిర్మించడానికి ఒక అవకాశంగా భావిస్తున్నాను' అని పేర్కొన్నారు.


## సైనిక విజయాలే మనకు స్ఫూర్తి

**కార్గిల్ విజయ్ దివస్‌పై సీఎం చంద్రబాబు ట్వీట్**

అమరావతి (చైతన్య రథం): కార్గిల్ విజయ్ దివస్ రోజున భారత సైనికుల ధైర్యాన్ని గుర్తు చేసుకుందామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'గడ్డకట్టిన శిఖరాలను అధిగమించి భారత సైనికులు సాధించిన విజయం.. ప్రతి భారతీయుడికీ స్ఫూర్తినిస్తోంది. సైనికుల ధైర్యానికి వందనం చేస్తూ.. మన ఘనమైన వారసత్వాన్ని గౌరవిస్తున్నా' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని కుట్ర పన్నిన పాకిస్థాన్‌కు భారత ఆర్మీ తన పరాక్రమాన్ని రుచి చూపింది. 'ఆపరేషన్ విజయ్' పేరిట కార్గిల్ నుంచి యుద్ధభేరి మోగించి శత్రుసేనలను తరిమికొట్టింది. ఇది జరిగి నేటికి 26 ఏళ్లు పూర్తవుతుంది.










## అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి మంత్రి లోకేష్

గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. అశోక్ గజపతిరాజును మంత్రి లోకేష్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన లోకేష్... ఆయనను కూడా సత్కరించారు.



















## అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి హాజరైన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

పనాజీ (చైతన్యరథం): గోవా గవర్నర్‌గా గాపూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణస్వీకారోత్సవానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారానికి ముందు, గోవాలోని హోటల్ తాజ్‌లో అశోక్ గజపతిరాజుతో కలిసి స్పీకర్ అయ్యన్నపాత్రుడు అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబసభ్యులు కూడా ఆయనతో పాటు ఉన్నారు.

## ఇళ్ల పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం
- ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు
- లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ



విజయవాడ (చైతన్యరథం): ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం లబ్ధిదారులకు శాశ్వత భూ హక్కు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేస్తున్నామని ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. సింగ్‌నగర్ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో 63వ డివిజన్ రాజీవ్‌నగర్ లో ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి శాశ్విత భూ హక్కు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ పట్టాలను శనివారం అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేకు, కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాయన మాట్లాడుతూ అజిత్‌సింగ్ నగర్, పాయకాపురం, వాంబే కాలనీ, న్యూ రాజరాజేశ్వరిపేట, రాజీవ్ నగర్ తదితర ప్రాంతాల లో దీర్ఘకాల సమస్యగా ఉన్న ఇళ్ల పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించామని చెప్పారు. శాశ్వత భూహక్కు పట్టాలకు నమోదు చేసుకున్న వారికి ప్రతిరోజూ నియోజకవర్గ కార్యాలయం లో ఇళ్ల పట్టాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి డివిజన్‌లో ఉన్న సమస్యలను టీడీపీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజ న్ అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు, కార్యకర్తలు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని తన దృష్టికి తీసుకుని వచ్చి ఆ సమస్య పరి ష్కారానికి ఎంతో కృషి చేస్తున్నారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఘంటా కృష్ణమోహన్, డివిజన్ అధ్యక్షుడు లబ్బా వైకుంఠం, ప్రధాన కార్యదర్శి కోలా శ్రీను, క్లస్టర్ ఇన్‌చార్జి బత్తుల కొండ, 62వ డివిజన్ ఇన్‌చార్జ్ పైడి శ్రీను, మోదుగుల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

### కడుపుమంటతోనే

# నీలి మీడియా తప్పుడురాతలు

- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపాటు
- కూటమి ప్రభుత్వంలో సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో సౌకర్యాలకు పెద్దపీట
- విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత
- ఏడాదిలోనే రూ.143 కోట్లతో హాస్టళ్లకు మరమ్మతులు
- రూ. 100 కోట్లతో నూతన హాస్టళ్ల నిర్మాణం
- వైసీపీ హయాంలో కనీస సౌకర్యాలూ కరువే

అమరావతి (చైతన్యరథం): సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థులకు కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు చూసి ఓర్వలేకనే వైసీపీ, నీలి మీడియా అక్కసు వెళ్లగక్కుతోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు.



శనివారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో విద్యార్థులకు కనీస సౌకర్యాలకు కల్పించిన పాపాన పోలేదు.. నేడు కూటమి ప్రభుత్వంలో హాస్టల్ విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రతకు పెద్దపీట వేస్తున్నాం.. దీంతో కడుపు మంటతో జగన్‌కు చెందిన మీడియాలో అసత్య కథనాలు ప్రచురిస్తున్నారని ఒక ప్రకటనలో మంత్రి డా. స్వామి దుయ్యబట్టారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.143 కోట్లతో హాస్టళ్లకు మరమ్మతులు చేస్తున్నాం, వీటిలో 80 శాతం పనులు పూర్తయ్యాయి. మరో రూ. 100 కోట్లతో నూతన హాస్టళ్లు నిర్మిస్తున్నాం. విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు జిల్లాకొక ప్రత్యేక వైద్యాధికారిని నియమించాం. అనారోగ్యానికి గురైన విద్యార్థుల్ని మానిటరింగ్ చేస్తూ.. వైద్యం అందిస్తున్నాం. అనారోగ్యంతో చనిపోయిన గురుకులాల విద్యార్థుల కుటుంబానికి అండగా సాంత్వన పథకం ద్వారా రూ.3 లక్షలు ఇస్తున్నాం. ఇవన్నీ జగన్‌కు, నీలి మీడియాకు కనపడటంలేదా? వైసీపీ హయాంలో హాస్టళ్లకు కనీసం మెయింటెనెన్స్ నిధులు కూడా ఇవ్వలేదు. హాస్టళ్ల దుస్థితికి వైసీపీ పాలనే కారణం. కూటమి ప్రభుత్వంలో హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం. మేం విద్యార్థులకు మేలు చేస్తుంటే వైసీపీ, నీలి మీడియా బురద చల్లే ప్రయత్నం చేస్తోంది. ఇలాంటి నీచ రాజకీయాలు చేసే జగన్ 11 సీట్లకు పడిపోయారని మంత్రి డా. స్వామి ధ్వజమెత్తారు.

# భారతీ సిమెంట్స్‌లో సిట్ సోదాలు

- లిక్కర్ స్కాం నిందితులకు చెందిన ఇతర సంస్థల్లోనూ

అమరావతి (చైతన్యరథం): ఏపీ మద్యం కుంభకోణం కేసు దర్యాప్తు తుది దశకు చేరుకుంటోంది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) విచారణలో వేగం పెంచి, కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కీలక నిందితుల ఇళ్లు, కార్యాలయాలపై దాడులు నిర్వహించింది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. జగన్‌కు చెందిన భారతీ సిమెంట్స్‌లో, ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన రాజ్ కసిరెడ్డికి చెందిన రిసోర్స్ వన్ కంపెనీలో, చాణక్యకు చెందిన టీ గ్రిల్ రెస్టారెంట్‌లో సోదాలు ఆరుగురితో కూడిన సిట్ బృందం జరిపింది. కార్యాలయాల్లో సోదాలతో పాటు ఎవరెవరు ఎక్కడెక్కడ,




ఎన్నిసార్లు భేటీ అయ్యారు? లిక్కర్ కుంభకోణానికి సంబంధించిన వ్యవహారాల్లో ఎవరి పాత్ర ఎంత? అనే దానిపై సిట్ అధికారులు పూర్తి సాంకేతిక ఆధారాలతో కూలంకషంగా ఆరా తీశారు. భారతీ సిమెంట్స్, రిసోర్స్ వన్, ట్రీ-గ్రిల్ సంస్థలతో సంబంధాలున్న వ్యక్తులపై దృష్టి సారించి, కీలక డాక్యుమెంట్లు, డిజిటల్ డేటాను స్వాధీనం చేసుకున్నారు.

సిట్ ఇప్పటికే అరెస్టు చేసిన బాలాజీ గోవిందప్ప భారతీ సిమెంట్స్‌లో డైరెక్టర్‌గా ఉండటంతో బంజారాహిల్స్‌లోని ఆ కంపెనీ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో పలు డాక్యుమెంట్లని సిట్ అధికారులు పరిశీలించారు. భారతీ సిమెంట్స్‌లో మద్యం సరఫరా కంపెనీలు, డిస్టలరీల యజమానులతో సమావేశాలు నిర్వహించినట్లు అధికారుల విచారణలో తేలింది.

# తప్పుడు రాతలు మానుకోకుంటే రాజకీయ సమాధే

- జగన్‌కు మంత్రి సవిత హెచ్చరిక
- ఐదేళ్ల పాలనలో సంక్షేమ హాస్టళ్లను గాలికొదిలేసి నేడు మొసలికన్నీళ్లు
- కూటమి పాలనలో హాస్టళ్లలో వసతులపై ప్రత్యేక శ్రద్ధ
- విద్యార్థుల చదువు, ఆరోగ్యం, భద్రతకు ప్రత్యేకచర్యలు




వినుకొండ (చైతన్యరథం): జనరంజక పాలన అందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై విషం కక్కడాన్ని జగన్ మానుకోవాలని, తన కరపత్రిక సాక్షిలో తప్పుడు రాతలు మానుకోకపోతే పజలు ఛీత్కారానికి గురై రాజకీయ సమాధి కావడం తథ్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్ సవిత హెచ్చరించారు. శనివారం పల్నాడు జిల్లా వినుకొండ పర్యటనకు వచ్చిన మంత్రి సవిత.. విలేకరులతో మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లలో పిల్లలకు ప్రత్యక్ష నరకం అంటూ సాక్షి పత్రికలో తప్పుడు కథనం ప్రచురించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి సంక్షేమ హాస్టళ్లను, బీసీ బిడ్డలను తీవ్ర నిర్లక్ష్యం చేశారన్నారు. 2019-24 మధ్య అయిదేళ్ల వైసీపీ పాలనలో బీసీ హాస్టళ్ల నిర్మాణాలకు, మరమ్మతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కనీసం విద్యుత్ బల్బు కాలిపోయినా, కుళాయి ట్యాప్ విరిగిపోయినా పట్టించుకోలేదన్నారు. దుప్పట్లు కూడా పంపిణీ చేయలేదన్నారు. డైట్ బిల్లులు రూ.110 కోట్లు, కాస్మెటిక్ చార్జీలు 31.02 కోట్లు, మరమ్మతులకు ఇస్తామన్న రూ.9 కోట్లు.. ఇలా రూ.150 కోట్ల మేర బీసీ హాస్టళ్ల విద్యార్థులకు జగన్ రెడ్డి బకాయిలు పెట్టారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డైట్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీల సహా రూ.150 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఇవే కాకుండా, వంట పాత్రల కొనుగోలుకు రూ.18 కోట్లు, హాస్టళ్ల మరమ్మతులకు రూ.13 కోట్లు, హాస్టళ్ల వసతి గదులు నిర్మాణానికి రూ.25 కోట్లు అందజేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్ల అభివృద్ధికి రూ.40 కోట్ల సీఎస్ఆర్, డీఎంఆర్ నిధులు మంజూరు చేశామన్నారు. బీసీ హాస్టళ్లలో ఎస్సార్ శంకరన్ సెంటర్లు, సీసీ కెమెరాలు, ఇన్వర్టర్లు, ఆర్వో ప్లాంట్‌లు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. ఇప్పటికే బీసీ హాస్టళ్ల విద్యార్థులకు లక్షకు పైగా దుప్పట్లు అందజేశామన్నారు. ఈ నెలాఖరులోగా అందరికీ దుప్పట్లు పంపిణీ చేస్తామన్నారు. ఎంజేపీ స్కూళ్ల అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేశామన్నారు. కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశామన్నారు. క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లు విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు కూడా అందజేస్తున్నామన్నారు. ఇదంతా కేవలం ఏడాది కాలంలోనే చేశామన్నారు. బీసీ విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు ఆరోగ్య భద్రత కూడా కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మేనమామని చెప్పుకుంటూ ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులను జగన్ రెడ్డి మోసగించాడన్నారు.

బడుగు, బలహీన వర్గాల ద్రోహి జగన్ రెడ్డి అని మండిపడ్డారు. జగన్ అసమర్థ పాలన వల్లే ఐదేళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో ఎటువంటి అభివృద్ధీ నోచుకోలేదన్నారు. ఐదేళ్ల పాటు హాస్టళ్లను, విద్యార్థులను గాలికొదిలేశారన్నారు.వైసీపీ ప్రభుత్వ తప్పిదాలను కూటమి ప్రభుత్వంపై నెట్టెయ్యడం సిగ్గు చేటని, చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల ఉన్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వంపై జగన్ తన మీడియాలో తప్పుడు రాతలు రాయడం మానుకోవాలని, లేకుంటే ప్రజల ఛీత్కారానికి గురికావడం ఖాయమని, ఇప్పుడొచ్చిన 11 సీట్లు కూడా కోల్పోయి రాజకీయ సమాధి కావడం తథ్యమని మంత్రి సవిత హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విజయవాడలో డ్రైన్ల ఆక్రమణలు తొలగించాలి

**మార్కింగ్ చేసి వెడల్పు చేయాలి - మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాలు - ఇళ్లు కోల్పోతే టిడ్కో ఇళ్లు ఇస్తామని వెల్లడి**



విజయవాడ (చైతన్యరథం): గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయా ల వల్ల విజయవాడ ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నగరంలో డ్రైన్ల నిర్మా ణాన్ని వైసీపీ ప్రభుత్వం మధ్యలో నిలిపివేయడంతో వర్షపు నీరు బయటకు వెళ్లకుండా అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. విజయ వాడ నగరంలో అవుట్ ఫాల్ డ్రైన్ల నిర్మాణంతో ప్రజల ఇబ్బందు లు తొలగిస్తామని తెలిపారు. అవుట్ ఫాల్ డ్రైన్ల ఆక్రమణలతో ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయన్నారు. డ్రైన్లను ఆక్రమించడం తో వర్షపు నీరు నిల్వ ఉండిపోయి సమస్యలు వస్తున్నాయని తెలిపారు. డ్రెయిన్ల ఆక్రమణలను వెంటనే మార్కింగ్ చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజయవాడ నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. శనివారం విజయవాడలో మంత్రి నారాయణ సుడిగాలి పర్యటన చేశారు. గుణదల పుల్లేటికట్ట, దర్శిపేట, పకీరు గూడెంలో అవుట్ ఫాల్ డ్రైన్లు, బెంజి సర్కిల్ ఫ్లైఓవర్ దిగువన వర్షం నీరు నిల్వ ఉండే ప్రాంతాలతో పాటు ఆటోనగర్‌లోని వీఎంసీ శాటిలైట్ స్టేషన్‌ను పరిశీలించారు. కొన్ని చోట్ల డ్రైన్లు వెడల్పుగా ఉండగా మరికొన్ని చోట్ల ఇరుకుగా ఉండ టంపై అధికారులను వివరణ అడిగారు. మరికొన్ని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలతో పాటు ప్రహరీగోడలను అవుట్ ఫాల్ డ్రైన్లను ఆక్రమించి నిర్మించడాన్ని గుర్తించారు. అవుట్ ఫాల్ డ్రైన్లు ప్రవా హానికి ఇబ్బందిగా మారిన అక్రమ కట్టడాలు తొలగించాలని కమి షనర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

**గత ప్రభుత్వం వల్లే ఇబ్బందులు**

విజయవాడ సిటీలో వర్షపు నీరు బయటికి వెళ్లేలా డ్రైనేజీల నిర్మాణానికి 2014 -19 మధ్య కాలంలో 500 కోట్లతో పనులు ప్రారంభించి 55 శాతం పూర్తిచేశాం. అయితే గత ప్రభుత్వం నిర్ల క్ష్యంతో ఆ పనులను నిలిపేసింది. దీంతో వర్షపు నీరు సిటీలో నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితి ఎదురవుతుందని తెలిపారు. మరోవైపు చాలాచోట్ల డ్రైన్లు ఆక్రమణకు గురయ్యాయి. 10 అడు గులు ఉండాల్సిన చోట డ్రైన్లు 2 అడుగులు మాత్రమే ఉన్నాయి. ఇలాగైతే నీరు బయటకు ఎలా వెళుతుందని అడిగారు. అందుకే ఆక్రమణలను మార్కింగ్ చేసి డ్రైన్లను వెడల్పు చేయాలని కమిష నర్‌ను ఆదేశించారు. ఆక్రమణలు ఉన్న చోట స్థానిక ప్రజాప్రతి నిధులు వారితో మాట్లాడతారు. ఎవరైనా ఇళ్లు కోల్పోతుంటే వారికి టిడ్కో ఇళ్లు కేటాయిస్తామని చెప్పారు. పేదలను ఇబ్బంది పెట్టాల నేది ప్రభుత్వ ఉద్దేశం కాదని తెలిపారు. కానీ ప్రజల ఇబ్బందులు తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వీఎంసీ, సీఆర్‌డీఏ నిధులతో విజయవాడలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగు చేస్తామని తెలిపారు. సెప్టెంబర్ నుంచి పనులు ప్రారంభించి 6 నెలల్లో పూర్తి చేసి వచ్చే వర్షాకాలం నాటికి విజయవాడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని వివరించారు.

**బుడమేరు ఆక్రమణలపై త్వరలో నిర్ణయం**

బుడమేరు ఆక్రమణలపై ఇరిగేషన్ శాఖ సాంకేతిక కమిటీ నియమించింది. త్వరలో నివేదిక ఇస్తుంది. అయితే బుడమేరును వెడల్పు చేయడమా? గట్లు ఎత్తు పెంచడమా? అనే దానిపై కూడా టెక్నికల్ కమిటీ పరిశీలిస్తుంది. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసు కుని త్వరలో ఓ నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఈ పర్యట నలో ప్రజారోగ్య విభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్ ప్రభాకర్, విజయ వాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, వీఎంసీ చీఫ్ ఇంజినీర్ శ్రీనాథ్‌రెడ్డి, ఇతర ఇంజినీర్లు, స్థానిక ప్రజాప్రతినిధు లు పాల్గొన్నారు.

# కర్నూలు సర్వజనాసుపత్రిలో విశ్రాంతి భవనం

**- రోగుల సహాయకుల కోసం నిర్మాణం**
**- రూ.14 కోట్లతో ముందుకొచ్చిన పీజీసీఐ**
**- వైద్య మంత్రి సత్యకుమార్ అభినందనలు**



అమరావతి(చైతన్యరథం): కర్నూలు సర్వజనాసుపత్రిలో (జీజీ హెచ్) ప్రతిరోజూ అధిక స్థాయిలో చికిత్సల కోసం ఇన్‌పేషెంట్లుగా చేరే రోగుల సహాయకుల కోసం రూ.14.15 కోట్ల ఖర్చుతో అన్ని సౌకర్యాలతో కూడిన విశ్రాంతి భవనాన్ని నిర్మించనున్నారు. ఈ వ్యయం మొత్తాన్ని భరించడానికి సికింద్రాబాద్ కేంద్రంగా పనిచేసే పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (పీజీసీఐ) ముందుకొచ్చింది. ఈ మేరకు వచ్చిన ప్రతిపాదనను సమగ్ర పరిశీలనా నంతరం వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదించా రు. 'విశ్రామ్ సదన్' పేరుతో నిర్మితమయ్యే ఈ భవనంలో రోగుల సహాయకుల కోసం మొత్తం 150పడకలు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో ఆఫీసు కార్యాలయం, రిక్రియేషన్ వసతులు, పంప్ హౌస్, ఓవర్‌హెడ్ నీటి ట్యాంకు, జనరేటర్, సోలార్ రూఫ్‌టాప్‌లు ఉంటాయి. నిర్మాణం పూర్తయిన వెంటనే ఈ విశ్రాంతి భవనాన్ని నిర్వహణ నిమిత్తం పీజీసీఐ కర్నూలు సర్వజ నాసుపత్రికి బదలాయిస్తుంది. ఎటువంటి లాభాపేక్ష లేకుండా వినియోగదా రుల నుంచి స్వల్ప రుసుం వసూలు చేసి భవనాన్ని నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ ఎంపిక చేసిన స్వచ్ఛంద సంస్థకు అప్పగిస్తారు. కర్నూలు సర్వజనాసుపత్రిలో రోగుల సహాయకుల కోసం సరైన వసతుల్లేని మూడు షెడ్లు ఉన్నాయి. సరైన భద్రత, పారిశుధ్యం లోపించడంతో పలు ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) కింద ఒక ఎకరం స్థలంలో విశ్రాంతి భవనాన్ని నిర్మించడానికి పీజీసీఐ ముందుకురావడంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. రోగులకు వసతి, లాభాపేక్ష లేకుండా రుసుం నిర్ణయం సౌకర్యం దుర్వినియోగం కాకుండా నివారించడం, రుసుం వసూలు జమ చేయడం, నిర్వహణ సంస్థ ఎంపికలకు సంబంధించి స్పష్టమైన విధివిధానాలను రూపొందిం చాలని మంత్రి ఆదేశించారు. కర్నూలు సర్వజనాసుపత్రిలో ఇన్‌పేషెంట్ల కోసం 1700 పడకలు ఉన్నాయి. ఇందులో 150 క్యాన్సర్ పేషెంట్ల కోసం కేటాయించారు. సగటున ప్రతిరోజూ 90 శాతానికి పైగా రోగులతో నిండుతున్నాయని, ఈ నేపథ్యంలో రోగుల సహాయకుల అవసరాల కోసం అన్ని వసతులతో కూడిన విశ్రాంతి భవనం అవసరముందని సర్వజనాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు తాము పంపి న ప్రతిపాదనను శీఘ్రమే ఆమోదించినందుకు మంత్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.


# పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు



విజయవాడ (చైతన్యరథం): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు స్థానిక నాయకులు శనివారం ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. సెంట్రల్ నియోజకవర్గంలోని 33వ డివిజన్ సత్యనారాయణపురం బూత్ నంబర్ 139 పరిధిలో ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రతి గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పట్ల ప్రజల అభిప్రాయాలు సేకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని ఎమ్మెల్యే బొండా ఉమా దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టారు. స్థానికంగా విద్యుత్ బిల్లులపై వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని సెంట్రల్ నియోజకవర్గ పార్టీ అబ్జర్వర్ దేవతోటి నాగరాజు హామీ ఇచ్చారు. బోండా ఉమా ఎమ్మెల్యేగా ఎన్నికైన సంవత్సర కాలంలోనే నియోజకవర్గంలో రూ.240 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, కులాలు, మతాలు, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ డివిజన్ ఇన్‌చార్జి గార్లపాటి విజయకుమార్, కేఎస్ఎస్ తమ్మ విజయలక్ష్మి, డివిజన్ యూత్ నాయకుడు డీ సూర్య, డివిజన్ సభ్యులు పాల్గొన్నారు.

# ద్వారకానాథ్‌రెడ్డి అనుచరుల భూకబ్జా

**స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు - ప్రజావినతుల్లో అన్నమయ్య జిల్లా వాసి ఫిర్యాదు**



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఏపీ స్టేట్ బిల్డింగ్ అండ్ ఇతర కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు అర్జీలు స్వీకరించారు. తాను కొనుగోలు చేసిన భూమిని వైసీపీ పార్టీకి చెందిన ద్వారకానాథ్‌రెడ్డి అనుచరులు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసము ద్రం మద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పి.చంద్రశేఖర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని అభ్యర్థించారు. తమకు విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి కొర్రపాటి చైతన్య అనే వ్యక్తి రూ.30 లక్షల వరకు డబ్బులు తీసు కుని మోసం చేశాడని గుంటూరు జిల్లా పెద్దకాకానికి చెందిన మొపర్తి దివ్య, మొపర్తి తరుణ్‌కుమార్, పల్నాడు జిల్లా అమరావతి మండలం ధరణి కోటకు చెందిన దండా అశోక్‌బాబు ఫిర్యాదు చేశారు. అతనిపై చర్యలు తీసుకుని డబ్బులు తిరిగి ఇప్పించాలని అభ్యర్థించారు. తన అకౌంట్‌లో ఉన్న రూ.3 లక్షల నగదు మాయం అయిందని ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన గుజ్జల అరుణ తెలిపారు. తన డబ్బులు కొట్టేసిన వారిపై చర్యలు తీసుకుని రికవరీ చేయాలని విజ్ఞప్తి చేశారు.



చైతన్యరథం

# టీడీపీతోనే బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ స్వాతంత్ర్యం

- తెలుగు జాతి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్
- జగన్‌లా ప్రజలను మేం మోసం చేయలేదు
- ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- దోర్నాలలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



యర్రగొండపాలెం (చైతన్యరథం): టీడీపీని స్థాపించి బడుగు, బలహీన వర్గాలకు ఎన్టీఆర్ రాజకీయ స్వాతంత్ర్యం కల్పించారని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గం దోర్నాలలో శనివారం ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ, సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రులు డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, ఆనం రామనారాయణరెడ్డి, వాసంశెట్టి సుభాష్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ప్రకాశం జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, కందుల నారాయణ రెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, బీఎన్ విజయ్ కుమార్, యర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాల టీడీపీ ఇన్‌ఛార్జిలు గూడూరి ఎరిక్షన్ బాబు, గొట్టిపాటి లక్ష్మి, కార్పొరేషన్ చైర్మన్లు దామచర్ల సత్య, నూకసాని బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ... తెలుగు జాతి ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ ఎప్పటికీ ఉంటారన్నారు. జగన్ లా ప్రజలను మేం మోసం చేయలేదు.ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో టీడీపీ విజయభేరి మోగించాలి. నగరిలో చిత్తు చిత్తుగా ఓడిన రోజా వేరే జిల్లాల్లోకి వచ్చి విమర్శలు చేస్తోంది, రోజా గతంలో టీడీపీ మహిళా నేతలు సుజాత, అనితలను అసెంబ్లీలో అవహేళన చేశారు. యర్రగొండపాలెం ఎమ్మెల్యే అసెంబ్లీకి రాకుండా దొంగచాటుగా సంతకాలు పెట్టి వెళ్తున్నాడు. వైసీపీ ఎమ్మెల్యేలు 11 మంది రాజీనామా చేస్తే ఈసారి ప్రజలు '0' ఇస్తారు. నాడు మంత్రిగా అధికారం వెలగబెట్టిన ఆదిమూలపు సురేష్ ఇక్కడ ప్రజలకు చేసింది ఏంటి? సురేష్ హయాంలో ఇక్కడ భూ దందాలు, భూ సంబంధిత హత్యలు జరిగాయి. రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి జరగాలంటే 2029లో ప్రజలు మళ్ళీ కూటమిని గెలిపించాలని మంత్రి డా. స్వామి పిలుపు ఇచ్చారు.

**తెలుగు ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్: మంత్రి సుభాష్**

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. తెలంగాణ ప్రాంతంలో పటేల్, పట్వారి వ్యవస్థను రద్దుచేసి అక్కడ బడుగులు జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేదవారి కడుపు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. ఈ సమావేశానికి నన్ను ఆహ్వానించిన ఎర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరు ఎలక్షన్ బాబుకి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

# రైతులకు ఇబ్బందులు రానివ్వం



- మంత్రి రవీంద్ర స్పష్టీకరణ
- గుండేరు డ్రైన్‌లో గుర్రపు డెక్క తొలగింపు పనుల పరిశీలన

మచిలీపట్నం (చైతన్యరథం): రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అండగా నిలిచి ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం మచిలీపట్నం మండలంలోని చిన్నాపురం గ్రామంలోని గుండేరు డ్రైన్‌లో గుర్రపు డెక్క తొలగించే కార్యక్రమాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నాపురం గ్రామ రైతులు మంత్రి వద్దకు వచ్చి మాట్లాడుతూ గుండేరు డ్రైన్‌పై ఉన్న పాత వంతెనను పూర్తిగా తొలగించ లేదని, కొత్త వంతెన కింద క్రాస్ బండలు అలాగే ఉన్నాయని, గుర్రపు డెక్క తొలగించకపోవడం వలన పై నుండి వచ్చే వరద నీరు సరిగా ప్రవహించడం లేదని, గతంలో వరదలు వచ్చి చుట్టుపక్కల పంట పొలాలు మునిగిపోయి నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

మంత్రి వెంటనే స్పందించి మాట్లాడుతూ రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని భరోసా ఇచ్చారు. గుండేరు డ్రైన్ కారణంగా పంట పొలాలు మునిగిపోకుండా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాత మంతెనను తొలగించేందుకు 25 లక్షల రూపాయలు ఇదివరకే మంజూరు చేశామని, ఆ నిధులతో దానిని తొలగించేందుకు వెంటనే తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రధాన వంతెన కింద ఉన్న క్రాస్ బండలు తొలగించేందుకు ఎంత ఖర్చవుతుందో అంచనాలు రూపొందించాలని ఇంజనీర్లకు మంత్రి సూచించారు. ఆ క్రాస్ బండలు తొలగించేందుకు దాదాపు 10 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని ఇంజనీర్లు వివరించారు. గుండుపాలెం, చిన్నాపురం, చిన్న యాదర పెద్ద యాదర గ్రామాల్లో ఉన్న డ్రైన్‌ల్లో ఈ సంవత్సరం రెండుసార్లు పూడికలు, గుర్రపుడెక్కలు తొలగించేందుకు ప్రభుత్వం 42 లక్షల రూపాయలను మంజూరు చేసిందని, ప్రస్తుతం 9 లక్షల రూపాయల వ్యయంతో చిన్నాపురం గుండేరు డ్రైన్‌లో పూడికలు, గుర్రపు డెక్కలు తొలగింపు కార్యక్రమం చేపట్టామని తెలిపారు.

గుండేరు డ్రైన్‌పై ఉన్న కొత్త వంతెన కింద ఉన్న క్రాస్ బండలు తొలగింపునకు తక్షణమే అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసుకుని తన వద్దకు రావాలని ఇంజనీర్లను మంత్రి రవీంద్ర ఆదేశించారు.

ఈ పర్యటనలో మంత్రి వెంట మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, జలవనరుల శాఖ కేసీ డివిజన్ ఈఈ రవికిరణ్, డీఈ అపర్ణ, డ్రైనేజీ డీఈ జేబీ నాయక్, ఏఈలు నజ్మారాణి, హరీష్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, చిన్నాపురం సర్పంచ్ కాగిత గోపాలరావు, కోన నీటి సంఘం అధ్యక్షుడు కేశన రమేష్ బాబు, చిన్నాపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు పినిశెట్టి నిరంజన్ రావు, పలువురు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# యూరియా, ఎరువుల కొరత రానివ్వొద్దు

- కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపె చర్యలు
- ఈసీ, పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు
- క్షేత్రస్థాయిలో కలెక్టర్ల తనిఖీలు తప్పనిసరి
- కలెక్టర్లకు సీఎస్ కె.విజయానంద్ ఆదేశం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో రైతులకు ఎక్కడా యూరి యా, ఇతర ఎరువుల కొరత లేకుండా చూడాలని కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి కె.విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఆందోళనకు గురిచేస్తే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కాంప్లెక్స్ ఎరువు లు తీసుకుంటేనే డీఏపీ విక్రయిస్తామని పలు ప్రాంతాల్లో వ్యాపా రులు నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అటువంటి వారిపై ఈసీ, పీడీ యాక్ట్‌లు నమోదు చేస్తామని హెచ్చ రించారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ అధికారు లు, ఇరిగేషన్ శాఖ అధికారులతో శనివారం సీఎస్ టెలీకాన్ఫరెన్స్ నిర్వ హించారు. జిల్లాల్లో యూరియా లభ్యత, వర్షాల నేపథ్యంలో చెరువులు, కాలువ గట్లకు గండ్లు పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీటి నిర్వహణపై పలు సూచనలు చేశారు.

అతిగా వినియోగంపై అవగాహన కల్పించండి

రైతులు పంటల అవసరానికి మించి యూరియా అధికంగా వాడుతున్నారని, దీనివల్ల భూమి నిస్సారమవుతుందనే అవగాహ నను రైతులకు కల్పించాలని సూచించారు. రసాయన ఎరువులు ఎక్కువ వినియోగించడం వల్ల భూసారం తగ్గి పంట ఉత్తత్తులపై ప్రభావం పడుతుంది. ఈ విషయాన్ని రైతులకు తెలియజేయాలి. రైతులకు అవసరమైన మేర యూరియా అందిస్తాం. భూసారం ప్రకారం శాస్త్రవేత్తలు సూచించిన మోతాదులోనే రైతులు ఎరువుల వినియోగించేలా చూడాలి. యూరియా కొరత ఉందని కొన్ని మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం జరుగు తోంది. అటువంటి కథనాలు వచ్చిన చోట కలెక్టర్లు వెంటనే స్పం దించి వాస్తవాలను తెలియజేయాలి. తప్పుడు ప్రచారం చేసే వారి పై చర్యలు తీసుకోవాలి. ప్రతిరోజూ రైతులకు ఎంత సరఫరా చేశాం, ఎంత నిల్వలు ఉన్నాయనే సమాచారాన్ని పక్కాగా అందిం చాలి. గోడౌన్లు, ఎరువుల దుకాణాలను తరచూ కలెక్టర్లు తనిఖీలు చేయాలి. రైతులతో కలెక్టర్లు, అధికారులు మాట్లాడాలి. ప్రతీ రైతు సేవా కేంద్రానికి అవసరమైన మేర స్టాక్ అందుబాటులో ఉంచు కోవాలి. నానో యూరియా వాడకంతో కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలి. పీజీఆర్ఎస్ పోర్టల్ నుంచి రైతుల సమ స్యలను స్వీకరించాలని ఆదేశాలు జారీ చేశారు.

ఉత్తమ నీటి నిర్వహణ తప్పనిసరి

ప్రస్తుతం రాష్ట్రంలో సమృద్ధిగా కురుస్తున్న వర్షాలు, ప్రాజెక్టు లకు ఎగువ నుంచి వస్తున్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఉత్తమ నీటి నిర్వహణ విధానాలను అధికారులు తప్పకుండా అమలుచేయాలని తెలిపారు. కోస్తా ప్రాంతంలో వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి. వచ్చిన వరదనీటిని వచ్చినట్లుగానే ముందుగా దిగువకు విడుదల చేయకుండా సాగు నీటి కాల్వలకు మళ్లించాలి. సముద్రంలోకి వృథాగా పోకుండా సాధ్యమైనంత వరకు అన్ని ప్రాజెక్టులు నింపాలి. అన్ని సమ్మర్ స్టోరేజ్ చెరువులను నీళ్లతో నింపుకోవాలి. ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్లు నిరంతరం సమన్వయంతో ఉండాలని సూచించారు. చెరువుగట్లు, కాల్వల గట్లకు గండ్లు పడకుండా జాగ్రత్తలు తీసు కోవాలని తెలిపారు. నీటి నిర్వహణతో భూగర్భజలాలు పెంచుకునే అవకాశం ఉందన్నారు. తుంగభద్ర ప్రాజెక్టుకు పెద్దఎత్తున వరద నీరు వచ్చి చేరుతున్న నేపథ్యంలో దిగువ ప్రాంతాల ప్రజలతో పాటు రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల పరిధిలో ఉండే ముంపు ప్రాంత ప్రజలను సమస్య తీవ్రతను బట్టి ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయా లని కలెక్టర్లు, అధికారులకు సూచించారు.

# కూటమితోనే అభివృద్ధి సాధ్యం


జగ్గయ్యపేటలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య


మైలవరం నియోజకవర్గంలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు


విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న శ్రేణులు


మోపిదేవి మండలంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న టీడీపీ కార్యకర్తలు, నాయకులు


వినుకొండ నియోజకవర్గంలో తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నేతలు


సుల్తానాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న టీడీపీ శ్రేణులు


ఆదోని నియోజకవర్గంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ శ్రేణులు


కోడుమూరు మండలం అనుగొండ గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే దస్తగిరి


తాళ్లపూడి మండలం బల్లిపాడు గ్రామంలో ముప్పిడి వెంకటేశ్వరరావు తొలి అడుగు


సర్వేపల్లిలో కరపత్రాలు పంపిణీ చేస్తూ అవగాహన కల్పిస్తున్న సోమిరెడ్డి రాజగోల్


పామర్రు నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే వర్ల


మంగళగిరిలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్సీ పంచుమర్తి


విజయవాడ నగరంలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న టీడీపీ శ్రేణులు


మార్కాపురం తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వాసంశెట్టి


జమ్మలమడుగులో ఇంటింటి ప్రచారం చేపడుతున్న భూపేష్‌రెడ్డి


రాజంపేటలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రాజు


అట్లూరులో తొలి అడుగు కార్యక్రమం చేపడుతున్న టీడీపీ శ్రేణులు


ఏలూరులో పర్యటిస్తున్న మంత్రి ఎన్ఎండీ ఫరూస్, ఎమ్మెల్యే బడేటి చంటి

## చంద్రబాబు సారథ్యంలో ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌరవం : గుమ్మిడి సంధ్యారాణి

### • అశోక్‌గజపతిరాజు గోవా గవర్నర్‌గా ప్రమాణస్వీకారం చేయడంపై హర్షం వ్యక్తం




సాలూరు (చైతన్యరథం): “ఉత్తరాంధ్ర అభివృద్ధికి అక్కడి నాయకులను టీడీపీ ఎప్పుడూ ప్రోత్సాహిస్తునే పనిచేస్తుందని మరోసారి స్పష్టమైంది. తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యంతో ఉత్తరాంధ్రకు చెందిన ప్రముఖ నాయకులకు అత్యున్నత స్థాయిలో గౌరవాలు లభించడం గర్వకారణం.” అని రాష్ట్ర స్త్రీ శిశు, గిరిజనశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన పూసపాటి అశోక్ గజపతి రాజుకి గోవా గవర్నర్ పదవి లభించడమేకాక, కింజరాపు రామ్మోహన్‌నాయుడుని కేంద్ర విమానయాన మంత్రిగా ఎంపిక చేయడం, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన కలిశెట్టి అప్పలనాయుడుని ఎంపీగా ఎంపిక చేయడం వంటి పరిణామాలు తెలుగుదేశం పార్టీ ప్రజా అనురాగానికి, నాయకత్వ పరిరక్షణకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. గత వైసీపీ పాలనలో అశోక్ గజపతిరాజు అన్యాయంగా వేధింపులకు గురయ్యారు. ఆయన నిబద్ధత, నీతి, నిజాయితీలకు నిలువుటద్దంలా ఉన్నా, ఆయనపై తప్పుడు కేసులు పెట్టి అవమానించడమే కాక, తీవ్ర మానసిక వేధింపులకు గురిచేయడం రాజకీయంగా తక్కువస్థాయి చర్యగా నిలిచింది. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రకు గౌరవం తక్కువ, దోపిడి ఎక్కువే జరిగింది. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో వచ్చిన పరిశ్రమలు వైసీపీ పాలనలో క్షీణించాయి. పరిశ్రమల పరంగా, నాయకత్వ పరంగా ఉత్తరాంధ్రను నిర్లక్ష్యం చేశారు. అయితే నేడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతోంది. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ వంటి డేటా సెంటర్లు విశాఖకు తరలివచ్చాయి. విశాఖలో ఐటీ సెజ్, ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ, భోగాపురం విమానాశ్రయం, స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ వంటి మెగా ప్రాజెక్టులు ఒక్క సంవత్సరం వ్యవధిలోనే సాధించగలిగారు. ఇక ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించడం ద్వారా పరిశ్రమల అభివృద్ధికి బలమైన పునాది వేసారు. ఇది ఉత్తరాంధ్ర ప్రజల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రేమ, నిబద్ధత, దృఢ సంకల్పానికి ప్రతీక.” అని సంధ్యారాణి పేర్కొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

### • రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం గరుగుబిల్లి మండలం కొంకిడివరం పంచాయతీ గ్రామంలో కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్‌తోయిక జగదీశ్వరీ ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మాజీమంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని సమస్యల గురించి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను రెండు కళ్ళుగా చేసుకొని మన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్థానికశాసన సభ్యురాలు జగదీశ్వరి కురుపాం నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం స్థానిక మండల పార్టీ అధ్యక్షులు అక్కిన మధుసూదనరావు, స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ట్రైకర్ బోర్డ్ డైరెక్టర్ లావణ్య, ఎఎంసి వైస్ చైర్మన్ గౌరీ శంకర్, నాయకులు తవిటినాయుడు, పురుషోత్తం నాయుడు, ముదిలిబాబు విజయవాంకుశం, అంబటి రాంబాబు, సింహాచలం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డ్రోన్ టెక్నాలజీ రైతులకు ఓవరం లాటింది

లక్కవరపుకోట (చైతన్యరథం): డ్రోన్ టెక్నాలజీ రైతులకు వరం లాంటిదని ఎమ్మెల్యే లలితకుమారి అన్నారు. రంగారా యపురం గ్రామంలో వ్యవసాయశాఖ అం దించిన డ్రోన్‌ను ఆమె శుక్రవారం ప్రారం భించారు. డ్రోన్ వినియోగంతో రైతులకు సమయం, ఖర్చు ఆదా అవుతాయని తెలిపారు. అంతకముందు సంతపేట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, కొల్ల భూపాల్‌నాయుడు, ఏడీ భానులత, ఏవో వి.హరికృష్ణ పాల్గొన్నారు.

# బాధ్యతతో పాలన సాగిస్తున్నాం : మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

## • కొత్తపేట నియోజకవర్గంలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న అమాత్యుడు



కొత్తపేట (చైతన్యరథం): "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమంలో భాగంగా గోపాలపురం గ్రామంలో నిర్వహించిన సభలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇన్‌ఛార్జ్ బండారు శ్రీనివాస్, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు కె.వి సత్యనారాయణరెడ్డి, సీనియర్ బీజేపీ నేత అయినవిల్లి సత్తిబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... నేడు ఏ ఇంటికి వెళ్లినా, ఏ గడప తట్టినా తల్లుల కళ్లల్లో ఆనందం.. మొహంలో చిరునవ్వు కనిపిస్తుంది. గతంలో వైఎస్ భారతిరెడ్డి, వైఎస్ జగన్ ఎంతమంది పిల్లలు ఉంటే ఎంతమందికి అమ్మఒడి ఇస్తామని.. అధికారం చేపట్టాక నిబంధనల పేరుతో ఎగ్గొట్టారు. చంద్రబాబు, కూటమి ప్రభుత్వం పుణ్యాన ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి నేడు తల్లికివందనం పడిందని తల్లులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పింఛన్ రూ.3 వేల నుంచి 4 వేలకు పెంచారని అవ్వ తాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒకటో తేదీనే ఇంటివద్ద సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్ అందుతుందని అవ్వ తాతలు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని త్వరలో కేంద్రం ఇచ్చే నిధులతో కలిసి అన్నదాత సుఖీభవ కూడా అమలు చేస్తామన్నారు. ఏడాది కాలంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి కళ్ళు కుట్టి వైసీపీ వాళ్ళు జీర్ణించుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. రాజకీయ ఉనికి కోసం జగన్మోహన్‌రెడ్డి ప్రజల మధ్య చిచ్చు పెడుతూ... రౌడీలను, గంజాయి స్మగ్లర్లు, భూ కబ్జాదారులను ప్రోత్సహిస్తూ.. రౌడీపాలన రావాలని కోరుకుంటున్నారు. నాడు అధికారంలో ఉండగా ఏనాడు ప్రజల కోసం బయటికి రాని వ్యక్తి.. నేడు రౌడీలు, గంజాయి స్మగ్లర్లు, మద్యం కుంభకోణం నిందితుల కోసం రోడ్ల మీదకు వస్తున్నారని అన్నారు. డీఎస్సీతో 16 వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయని అన్నారు. ఐదేళ్ల పాటు ప్రజలు, నాయకులను పట్టించుకోని జగన్ మోహన్ రెడ్డి.. ఏడాది దాటకుండానే ఫ్రస్ట్రేషన్‌తో రోడ్ల మీదకు వస్తున్నారని, వైసీపీని ప్రజలు ఛీకొట్టి.. తిరస్కరిస్తే.. 164 సీట్లతో కూటమిని ఆశీర్వదిస్తే తాము బాధ్యతతో పాలన చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిశుభ్రతకు మారుపేరుగా నిలిచిన రాజమహేంద్రవరం




రాజమహేంద్రవరం (చైతన్యరథం): స్థానిక ఆనం కళా కేంద్రంలో జరిగిన స్వచ్ఛ సర్వేక్షన్-2024 కార్యక్రమానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కలెక్టర్ పి ప్రశాంతి తదితరులతో కలిసి మాట్లాడారు. రాజమహేంద్రవరం... మన నగరం... పరిశుభ్రతకు మారు పేరుగా నిలిచిందన్నారు. ఇందుకు కారణమైన పారిశుద్ధ్య కార్మికులు, అధికారులు, ఎన్డీయే కూటమి కుటుంబ సభ్యులకు తన ధన్యవాదాలు తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా జాతీయ స్థాయి స్వచ్ఛ సర్వేక్షణ్- 2024లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన మన రాజమహేంద్రవరానికి జాతీయ స్థాయిలో 19వ ర్యాంకు... రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. 2019లో 98వ స్థానం, 2020లో 51వ స్థానం, 2021లో 41వ స్థానం, 2022లో 97వ స్థానం, 2023వ సంవత్సరంలో 59వ స్థానంలో ఉన్నామని... ఒక్క ఏడాది 2024లో అది కూటమి ప్రభుత్వంలో 19వ స్థానానికి చేరామన్నారు. నాడున్నది అదే కార్మిక వ్యవస్థ... నేడున్నది అదే కార్మిక వ్యవస్థ కానీ ప్రభుత్వమే మారింది... ఆలోచనలు మారాయి... అవగాహన కలిగిన ప్రభుత్వం వచ్చిందన్నారు. ఎన్నికల ముందు ఆరోగ్యకరమైన రాజమండ్రి అని నేనంటే "ఆరోగ్యకరమైన రాజమండ్రా..?" అంటే ఏంటన్నారు. ఆరోగ్యకర రాజమహేంద్రవరం అంటే మంచి పారిశుద్ధ్యం, మంచి డ్రైనేజీ వ్యవస్థ వాటిపైనే ప్రత్యేక దృష్టి పెట్టామని, నగరంలోని డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నాం... నగరం అభివృద్ధి చెందుతోందన్నారు. పారిశుధ్యం ప్రక్షాళనలో భాగంగా డ్రైనేజీల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి ఎప్పటికప్పుడు డీ సిల్టేషన్ చేయడం జరుగుతోంది. వీటన్నింటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అదే పని మీద ఉండడం వల్ల ఇది సాధ్యమైంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని స్వచ్ఛ సర్వేక్షన్ - 2024 అవార్డు అందుకున్న అధికారులకు రాజమహేంద్రవరం నగర ప్రజల తరపున అభినందనలు తెలిపారు. పరిశుభ్రత విషయంలో మన నగరాన్ని దేశంలోనే మొదటి స్థానానికి చేర్చేందుకు సంకల్పిద్దాం... మనమంతా కలిసికట్టుగా పని చేద్దాం అని పిలుపునిచ్చారు.



# అభివృద్ధికి బాట... సంక్షేమాన్ని ప్రతి గుమ్మానికి చేర్చాం

## • సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నసీర్, నక్కా ఆనందబాబు



గుంటూరు (చైతన్యరథం): "నగరంలోని తొమ్మిదో వార్డు రూపురేఖలు మార్చేశాం. అధికారం చేపట్టిన వెంటనే ఈ వార్డు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం. కేవలం ఏడాదిలోనే సుమారు రూ.5 కోట్లతో సీసీ, రోడ్లు డ్రెయిన్లు నిర్మించాం. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాం. అందుకే ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభిస్తోంది" అని గుంటూర తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సుపరిపాలన -తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక తొమ్మిదో వార్డులో వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుతో కలిసి ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. తమ వార్డు అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి, ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ఎమ్మెల్యే నసీర్ రాకతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ఆనంద్ బాబు, నసీర్ కు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులకు సక్రమంగా అందుతున్నాయా? లేవా? అని అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంత అధికారులతో మాట్లాడి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరువ కావాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు నసీర్, నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అన్ని ప్రాంతాలను నిర్వీర్యం చేశారని, అభివృద్ధికి ఆమడదూరంలో నిలిపారని విమర్శించారు. ప్రజలకు అవసరమైన కనీస వసతులు కల్పించకుండా తీవ్ర ఇబ్బందులు పెట్టారని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం విజన్‌తో ముందుకు వెళుతోందని చెప్పారు. అందులో భాగంగా అన్ని కాలనీలు ప్రగతి బాటలో పరుగులు తీస్తున్నాయని తెలిపారు.

# ప్రజాదర్బార్‌లో ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం

## •ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట (చైతన్యరథం): నియోజకవర్గంలోని ప్రజల ప్రతి సమస్య పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని పలువురు హాజరై వినతి పత్రాలను ఎమ్మెల్యేకు సమర్పించారు. తమ సమస్యల పరిష్కరించమని కోరారు. ఎమ్మెల్యే తక్షణమే సంబంధిత అధికారులకు సమస్య తెలిపి సత్వరమే సక్రమ పరిష్కారం ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగా మల్లేపల్లిలో తురాయి చెట్టు వద్ద నుంచి వేలిది వారి కాలవ వరకు రోడ్డు అధ్వాన పరిస్థితుల్లో ఉండడంతో తక్షణమే రోడ్డు వేయించాలని మల్లేపల్లి రైతులతో కలిసి జనసేన జిల్లా కోఆర్డినేటర్ రామకుర్తి నరసింహం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేయగా ఆ సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాజకీయాలకతీతంగా గ్రామాల్లో మౌలిక వసతుల అవసరాలపై ప్రజలు ప్రజా దర్బార్లో తెలియచేయాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్యం, నీటి సరఫరా వంటి ప్రజా అవసరాలపై ప్రజా దర్బార్లో తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమం మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, గోకాడ రాంబాబు, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ గల్లా రామచంద్రరావు, కాళ్ల వెంకటేష్, నాగం వెంకటపతి, ఆయిల్ స్వామి, బిట్ర ప్రభాకర్ రావు, రామకుర్తి నాగేశ్వరరావు, నంద్యాల గోపాలం తదితరులు పాల్గొన్నారు.

# క్వాంటమ్ వ్యాలీతో యువతకు ఉజ్వల భవిష్యత్తు

## •రాష్ట్రంతో పాటు దేశ ముఖచిత్రమే మారబోతోంది : ఎంపీ కేశినేని శివనాథ్



తిరువూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి దార్శనికతకు ప్రతిరూపమైన క్వాంటమ్ వ్యాలీతో రాష్ట్రంతో పాటు దేశ ముఖచిత్రమే మారబోతోందని, దీంతో యువతకు ఉజ్వల భవిష్యత్తు సొంతమౌతుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. కేశినేని ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ), ఆధ్వర్యంలో శనివారం విసన్నపేటలోని శ్రీ శ్రీనివాస మెగా జాబ్ మేళాను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, ఆర్.డి.వో మాధురి, ఎమ్మార్వో లక్ష్మీ కళ్యాణి, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో 20కుపైగా సంస్థలు పాల్గొన్నాయి. ఎస్ఎస్సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, బీటెక్, పీజీ విద్యార్హతలతో ఉద్యోగాలు ఇచ్చేందుకు సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. దాదాపు ఈ జాబ్ మేళాలకు రెండు వేల మంది యువతీయువకులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగావకాశాల కల్పనతో పాటు ప్రతిఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త కావాలనే ఉద్దేశంతో సీడాప్ (ఎస్ఈఈడీఏపీ) ద్వారా పెద్దఎత్తున నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉచితంగా భోజనం, వసతి కల్పిస్తూ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటుచేయనున్నట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన వికసిత్ భారత్, ముఖ్యమంత్రి నేతృత్వంలోని స్వర్ణాంధ్రకు యువతే రథసారథులు అని, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతిఒక్కరూ ఎంటర్ప్రెన్యూర్ దిశగా అడుగులేయాలని సూచించారు. ఎన్టీఆర్‌జిల్లా అంటేనే ఎంటర్ప్రెన్యూర్‌షిప్‌కు పేరుందని.. ఇక్కడి నుంచే ఎంతోమంది ఉన్నత స్థానాలకు ఎదిగారని పేర్కొన్నారు. ఓ రైతు కుటుంబంలో జన్మించి ఐఏఎస్‌గా ఎదిగిన మన జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, తూర్పు గోదావరి జిల్లాలోని గిరిజన ప్రాంతంలో జన్మించి ఆర్.డి.వోగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న మాధూరి వంటివారిని స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని సూచించారు. తిరువూరు నియోజకవర్గంలో త్వరలో లెదర్ పరిశ్రమ ప్రారంభిస్తామన్నారు.

**యువత అవకాశాలు అందిపుచ్చుకోవాలి : ఎమ్మెల్యే కొలికపూడి**

రాష్ట్రంలో అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనను రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకొందని, ఈ లక్ష్య సాధనకు వివిధ రకాల పాలసీలు తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ తో కలిసి తిరువూరు నియోజకవర్గంలో లెదర పరిశ్రమతో పాటు, రెండు మూడు పరిశ్రమలు తీసుకురావటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. యువత మంచి ఉద్యోగాలు పొందేందుకు జాబ్ మేళాలు మంచి వేదికలని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించనున్నామని, యువత వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొలికపూడి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మారిన పరిస్థితులకు రోడ్ల నిలువెత్తు నిదర్శనం

● వినుకొండలో పలు అభివృద్ధి పనులకు మంత్రులు సవిత, గొట్టిపాటి, చీఫ్ విప్ జీవీ ప్రారంభోత్సవం



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో అయిదేళ్ల వైసీపీ, ఏడాది కూటమి పాలనలో మారిన పరిస్థితులకు రహదారులే నిలువెత్తు నిదర్శనమన్నారు మంత్రి సవిత, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. రోడ్ల నుంచి సూపర్‌సిక్స్ వరకు అధికారంలోకి వస్తే ఏం చేస్తామని చెప్పామో చేసి చూపించి ప్రభుత్వం తమదని గర్వంగా చెప్పగలమన్నారు. వినుకొండ మండలంలో కొత్తగా నిర్మించిన రోడ్లను మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శనివారం ప్రారంభించారు. నరగాయపాలెం నుంచి వెంకుపాలెం వరకు రూ.4కోట్లతో నిర్మించిన పంచాయతీరాజ్ తారు రోడ్డు, తిమ్మాయపాలెం నుంచి దొండపాడు వరకు రూ.6 కోట్లతో నిర్మించిన పంచాయతీరాజ్ తారురోడ్డు ప్రారంభించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ... ఇది మంచి ప్రభుత్వమని చెప్పడానికి ఈరోజు ప్రారంభించిన రోడ్లే నిదర్శనమన్నారు. ఏడాదిలోనే రూ.6.15కోట్లతో వినుకొండ-మార్కాపురం ఆర్‌అండ్‌బీ రహదారిని ఏర్పాటు చేశారన్నారు. టీడీపీ గత ప్రభుత్వంలో పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా నారా లోకేష్ ఉన్నప్పుడు వేసిన చంద్రన్న బాటలే ఉన్నాయని, వైసీపీ ప్రభుత్వంలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప గోతుల్లో ప్రాణాలు పోతున్నా పట్టించుకోలేదన్నారు. పల్లె పండగలో భాగంగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రతి గ్రామంలో కూడా సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మించి అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని చెప్పారు.

చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... 2018 ఏడాది చివరిలో మంజూరైన ఈ రహదారుల పనులను తామే ప్రారంభించామని కానీ వైసీపీ ప్రభుత్వంలో తట్ట మట్టి కూడా పోసిన పాపాన పోలేదన్నారు. మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.6.15 కోట్లతో తిమ్మాయ పాలెం-దొండపాడు రహదారిని పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇదేగాక రాష్ట్రవ్యాప్తంగా కొత్త రోడ్ల నిర్మాణానికి రూ.వెయ్యి కోట్లు మంజూరు చేసినందుకు సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే రూ.861 కోట్లతో 20 వేల కిలోమీటర్లకుపైగా రోడ్లకు మరమ్మతులు చేశామన్నారు. తొలి ఏడాదిలోనే ప్రాధాన్యత క్రమంలో నూతన రోడ్ల నిర్మాణం చేపట్టి వేగంగా పూర్తి చేస్తున్నామన్నారు.

వినుకొండలో బాలికల బీసీ గురుకుల పాఠశాల లేదని, బీసీ గురుకుల పాఠశాలను మంజురూ చేయాలని ఈ సందర్భంగా మంత్రి సవితకు విజ్ఞప్తి చేశారు. నూజండ్ల మండలంలోని బీసీలకు ఒక మంచి భవనం నిర్మించి ఇవ్వాల్సిన అవసరం ఉందని, వినుకొండ బీసీ బాలుర రెసిడెన్షియల్‌కు కూడా నిధులు కావాల్సిన అవసరం ఉందని, బొల్లాపల్లిలో బీసీ వసతిగృహం లేకపోతే అడిగిన వెంటనే వేరే నియోజకవర్గాన్ని కాదని కూడా మనకు కేటాయించారని, అందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కనిగిరి ఎమ్మెల్యేలు అశోక్‌రెడ్డి, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి ప్రగతి బాటలు వేస్తున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి

●రూ.2.7కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గం 28వ డివిజన్ అభివృద్ధికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రగతి బాటలు వేస్తున్నారు. శనివారం గుంటూరు 28వ డివిజన్ సీతమ్మ కాలనీలో రూ . 2.7 కోట్లతో సిసి రోడ్లు, డ్రైన్లు, కల్వర్ట నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... స్థానిక సీతమ్మ కాలనీ, ఎన్జీఓస్ కాలనీలలో రూ. 2.7 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయటం చేయటం జరిగిందన్నారు. ఈ సీతమ్మ కాలనీ వెనుకబడిన ప్రాంతంగా ఉండేది, గడిచిన 5 ఏళ్ళ వైసీపీ పాలనలో కార్పొరేటర్ ఈ ప్రాంతంను అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం ఇక్కడ సిసిరోడ్లు, డ్రైన్లు, మంచి నీటి కుళాయి కనెక్షన్లు, కల్వర్ట్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సంపన్నులు మానవతా ధృక్పథంతో పీ-4లో భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పిలుపు



చిలకలూరిపేట (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మానసపుత్రిక పీ-4 పథకం... పేదల్ని ఆర్థికంగా స్థితిమంతుల్ని చేయాలన్న ధృడ చిత్తంతోనే ఆయన మార్గదర్శుల సేవల్ని కోరుతున్నారని, సంపన్నులు మానవతా ధృక్పథంతో పేదలసేవలో భాగస్వాములు కావాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. శు క్రవారం పట్టణంలోని 25,26,27,28,29 వార్డుల్లో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో పాల్గొన్నారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న ప్రత్తిపాటి.. ప్రాధాన్యత క్రమంలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గత పాలకుల విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని చంద్రబాబు ఏడాదిలో గాడిలోపెట్టారు... భవిష్యత్ లో అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తారు. గత పాలకుల విధ్వంసంతో కోలుకోలేని విధంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఏడాదిలో చంద్రబాబు గట్టెక్కించారని, ఇంకా అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించే దిశగా పాలన సాగిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. త్వరలోనే ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేయనుందన్న ప్రత్తిపాటి.. భర్తల్ని పోగొట్టుకున్న ప్రతి వితంతువుకి పింఛన్ అందుతుందన్నారు. ఆగస్ట్ 15 నుంచి ప్రారంభమయ్యే ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. యువతకు ఉపాధే లక్ష్యంగా పలుకంపెనీలతో ఒప్పందాలు.. పెట్టుబడులు సాధన దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. త్వరలోనే నిరుద్యోగ యువతకు నెలవారీ భృతి అందించనుందన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే ఎస్సీ, ఎస్టీ యువతకు ఇప్పటికే ప్రభుత్వం ఉచిత శిక్షణను అందిస్తోందన్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించిన ప్రత్తిపాటి.. అక్కడే అధికారులతో మాట్లాడి.. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలని ఆదేశించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు, రోగాలు ప్రబలకుండా వార్డుల్లో క్రమం తప్పకుండా శానిటైజేషన్ చర్యలు చేపట్టాలన్నారు. మురుగునీరు, వర్షపు నీరు రోడ్లపైకి చేరకుండా ఎప్పటికప్పుడు కాలువలు శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు.

# రోడ్లు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి : ఎంపీ బాలసౌరి

●అంగులూరు గ్రామంలో రూ.32 లక్షలతో నిర్మించిన మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ ప్రారంభం



గుడ్లవల్లేరు (చైతన్యరథం): మచిలీపట్నం పార్లమెంటు పరిధిలో రోడ్లు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి ఢిల్లీ స్థాయిలో కృషి చేస్తున్నామని ఎంపీ వల్లభనేని బాలసౌరి అన్నారు. ప్రజల త్రాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి రూ.6వేల కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలను ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ వెల్లడించారు. గుడ్లవల్లేరు మండలంలోని అంగులూరు గ్రామంలో ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.32 లక్షల ఎన్‌హెచ్‌పీసీ సంస్థ సిఎస్‌ఆర్ నిధులతో నిర్మించిన మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే రాముతో కలిసి, ఎంపీ బాలసౌరి ప్రారంభించారు. పర్యటనలో భాగంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ బాలసౌరి మీడియాతో మాట్లాడుతూ... పార్లమెంటు పరిధిలోని రోడ్లు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా కృష్ణానదికి ఆనుకొని ఉన్న ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రజాప్రతినిధులందరం ఉమ్మడిగా కృషి చేస్తున్నామన్నారు. మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని రోడ్ల సమస్యలను సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. రాబోవు రెండేళ్లలో అన్ని రహదారులతో పాటుగా, రైతులకు ఉపయోగపడేలా డొంక రోడ్లను కూడా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనల రూపొందించినట్లు ఆయన చెప్పారు. ప్రజల విజ్ఞప్తుల మేరకు రైల్వే సమస్యలపై త్వరలో అధికారులతో సమావేశం నిర్వహించి... పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... ఎంపీ బాలసౌరి సహకారంతో రానున్న రోజుల్లో గుడివాడ నియోజకవర్గంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ఎంపీ బాలసౌరికు ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు. రాబోవు రోజుల్లో గుడివాడ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము పునర్ఘటించారు.

# ప్రజాబంధు ప్రగడ కోటయ్య.. వ్యక్తిగతంగాను, రాజకీయంగాను ఆదర్శప్రాయులు : ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



మంగళగిరి (చైతన్యరథం) : ప్రజాబంధు ప్రగడ కోటయ్య వ్యక్తిగతంగాను, రాజకీయంగాను ఆదర్శప్రాయుడని చేనేత నాయకులు కొనియాడారు. శనివారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ అధ్యక్షతన ప్రగడ కోటయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రగడ కోటయ్య చిత్రపటానికి చేనేత నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా నిడుబ్రోలు గ్రామంలో 1915వ సంవత్సరం జూలై నెల 26వ తేదీన జన్మించిన ప్రగడ కోటయ్య చేనేత బిడ్డగా తన తుదిశ్వాస వరకు దేశంలోని చేనేత ప్రజల సంక్షేమం, చేనేత కార్మికుల సమస్యలు, చేనేత పరిశ్రమ కోసం నిరంతరం తపించి, ప్రభుత్వాలతో పోరాడిన పోరాట యోధుడు ప్రగడ కోటయ్య అని పేర్కొన్నారు. సహకార సంఘాల ఏర్పాటుకు ఎంతో కృషి చేశారన్నారు. చేనేత పరిశ్రమే ప్రగడ కోటయ్య - ప్రగడ కోటయ్యే చేనేత పరిశ్రమ అన్నట్లుగా కృషి చేసినట్లు తెలిపారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ఒకసారి శాసనమండలి సభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా చట్టసభల్లో చేనేత హక్కుల కోసం తన గళాన్ని వినిపించిన నేత ప్రగడ కోటయ్య అని అన్నారు. ప్రగడ కోటయ్య స్ఫూర్తితో మంత్రి నారా లోకేష్ చేనేతలకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. చేనేతల ఆర్థికాభివృద్ధికి మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్నంగి శివశేషగిరిరావు, కారంపూడి అంకమ్మరావు, ఊట్ల శ్రీమన్నారాయణ, సుఖమంచి గిరిబాబు, జంజనం వెంకట సుబ్బారావు, బట్టు చిదానంద శాస్త్రి, వంగర పెద లక్ష్మయ్య, పొట్లబతుని లక్ష్మణరావు, కుంభ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# దోర్నాలలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

పాల్గొన్న మంత్రులు ఎమ్మెల్యేలు పార్టీ నేతలు, శ్రేణులు

ఎర్రగొండపాలెం, (చైతన్యరథం): నియోజకవర్గంలోని దోర్నాల పట్టణంలో స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ప్రకాశం జిల్లా శాసనసభ్యులు, రాష్ట్ర బోర్డు చైర్మన్లు, స్థానిక తెలుగుదేశం నాయకులు, భారీ ఎత్తున ప్రజలు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొదటగా నాయకులు దోర్నాల పట్నంలోని పురవీధుల్లో టాప్ లేని వాహనంపై ప్రజలకు అభివాదం చేస్తూ ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం ఆంధ్రుల ఆరాధ్య దైవం స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ జరిగింది. అనంతరం



బహిరంగ సభలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత నాలుగు దఫాలుగా తెలుగుదేశం పార్టీకి ఈ ప్రాంత ప్రజలు అన్యాయం చేస్తున్నారని అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ పరిపాలనలోని వెలుగొండ ప్రాజెక్టు అభివృద్ధి జరిగిందని గత పాలకులు వెలుగొండ ప్రాజెక్టు పూర్తయిందని జాతికి అంకితం చేసి వెళ్లారని తీరా అక్కడ చూస్తే మొండి గోడలు దర్శనం ఇచ్చాయని ఇంకా వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలంటే నాలుగువేల కోట్లు అవసరమని వచ్చే రెండేళ్లలో ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజలు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్, ఒంగోలు పార్లమెంట సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, సంతనూతలపాడు శాసనసభ్యులు విజయ్ కుమార్, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుమల అశోక్ రెడ్డి, కనిగిరి శాసనసభ్యులు, ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, రాష్ట్ర మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య, టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ మరి రెడ్డి శ్రీనివాసరెడ్డి, దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ తదితర నాయకులు ఎర్రగొండపాలెం తెలుగుదేశం నాయకులు భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఇంటింటికీ టీడీపీ

కొడుకు, కోడళ్లతో పాల్గొన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

సర్వేపల్లి, (చైతన్యరథం): నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలిఅడుగు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతోంది. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న చేస్తున్న అభివద్ధి, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతి వివరిస్తున్నారు. శనివారం వెంకటాచలం మండలం కసుమూరు పంచాయతీ చింతలపాళెంలో పర్యటించిన రాజగోపాల్ రెడ్డి ఆత్మీయ స్వాగతం పలికిన ప్రజానీకాన్ని పలకరించి బాగోగులపై ఆరా తీశారు. సోమిరెడ్డి ఏ కష్టమొచ్చినా చెప్పుకోవాలని, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో పరిష్కరిస్తామని ప్రజలకు రాజగోపాల్‌రెడ్డి భరోసా ఇచ్చారు.



# విజనరీ చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

- రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్

మార్కాపురం, (చైతన్యరథం): నియోజకవర్గంలో కొనకనమిట్ల మండలంలో చినమనగుండం గ్రామంలో రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, స్థానిక మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటగా గ్రామంలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి మంత్రివర్యులు, పార్లమెంట్ సభ్యులు, స్థానిక శాసనసభ్యుడు పాంప్లెట్లు పంచారు. గడిచిన సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేసిన సంక్షేమ పథకాల గురించి సవివరంగా వివరించారు. అనంతరం గ్రామస్తులు ఉద్దేశించి మాట్లాడుతూ దొంగే దొంగ అన్నట్లుగా వైసీపీ నాయకుల పరిస్థితి ఉందని తెలుగుదేశం ప్రభుత్వం మోసపు హామీలు ఇచ్చిందని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి 3000 రూపాయలు పెన్షన్ ను ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 4వేల రూపాయలకు పెంచామని, తల్లికి వందనం పథకము ద్వారా కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న వారి తల్లి అకౌంట్లో ప్రతి ఒక్క విద్యార్థికి 13వేల చొప్పున జమ చేసామని గుర్తు చేశారు. దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. అన్నా క్యాంటీన్ ల ద్వారా ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. రైతుభరోసా పథకం ద్వారా ఆగస్టు నెలలో ప్రతి రైతు ఎకౌంట్లో 20,000 రూపాయలు వేస్తున్నాము అన్నారు. డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు 16, 500 టీచర్ పోస్టులు భర్తి చేస్తున్నామని అన్నారు. ప్రవేట్ కంపెనీల భాగస్వామ్యంతో దాదాపు 8 లక్షలు ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. వైసీపీ నాయకులు అహంభావంతో మాట్లాడిన మాటలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పి 11 సీట్లు పరిమితం చేశారని అయినా వారికి ఇప్పటికీ బుద్ధి రాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కొనకన మిట్ల మండల నాయకులు, చినమనగుండం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# చేనేత ఉద్యమ సూరీడు ప్రగడ కోటయ్య

చీరాలలో ఘనంగా ప్రజాబంధు జయంతి

చీరాల, (చైతన్యరథం): చేనేతల పరిరక్షణ కోసం అహర్నిశలు ఆరాటపడి ఉద్యమ భావజాలంతో చేనేత రంగాన్ని నూతన పుంతలు తొక్కించిన ఘనత స్వర్గీయ'ప్రగడ కోటయ్యకు దక్కుతుందని చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నారు. శనివారం ప్రజాబంధు ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా చీరాల మున్సిపల్ కార్యాలయంలోప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పగడ కోటయ్య చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే కొండయ్య, మున్సిపల్ చైర్మన్



సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య పలువురు కౌన్సిల్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ పగడ కోటయ్య కేవలం చేనేత రంగ అభివృద్ధికే గాక రైతాంగ, బడుగుబలహీన వర్గాల అభ్యున్నతకి అహర్నిశలు కృషి చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేనేత రంగానికి సరసమైన ధరలకు నూలు అందించాలనే ఉద్దేశంతో 11 చోట్ల సహకార నూలు మిల్లులు స్థాపించిన విషయాన్ని ఎమ్మెల్యే కొండయ్య ఈ సందర్భంగా ప్రత్యేకంగా గుర్తుచేశారు. స్థాపించచేశారన్నారు. జీవితాంతం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అవిశ్రాంత పోరాటం చేసిన ప్రగడ కోటయ్య చేనేత రంగ అభ్యున్నతికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు వ్యక్తిగతంగానూ, రాజకీయంగానూ ఆయన స్ఫూర్తితో ముందుకుసాగుతామన్నారు. ప్రజాబంధు ప్రగడ కోటయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# నెల్లూరు రూరల్‌లో మౌలిక వసతులకు ప్రాధాన్యత



నెల్లూరు, రూరల్, (చైతన్యరథం): నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 18వ డివిజన్, హరనాథపురం 1వ వీధిలో 25 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 18వ డివిజన్ అభివృద్ధికి 4.30 కోట్ల రూపాయల నిధులు కేటాయించామన్నారు. 18వ డివిజన్ పేద, మధ్యతరగతి కుటుంబాలు అధికంగా నివసిస్తున్న ప్రాంతమని ఈ డివిజన్ ను అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో నెల్లూరు రూరల్ లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎక్కడికక్కడ ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారన్నారు.

## శాసనసభ సంయుక్త కమిటీ సభ్యురాలిగా ప్రశాంతి

కోవూరు, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ, శాసన మండలి సభ్యులతో 2025-26 సంవత్సరానికి ఉభయ సభల సంయుక్త కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కమిటీలలో మహిళ, శిశు సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ కమిటీ సభ్యురాలిగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నియమితులయ్యారు.



## పీ4 పై జిల్లా స్థాయి సమీక్ష

పాల్గొన్నమంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు

మార్కాపురం, (చైతన్యరథం):ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రైవేట్ ప్రజా భాగస్వామ్యంలో (పీ 4)లో భాగంగా మార్కాపురం నియోజకవర్గంలో సౌజన్య కన్వెన్షన్ హాలో ఏర్పాటు జిల్లా అధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్ తమిళ్ అన్సరియా, జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, దామచర్ల జనార్ధన్, ముత్తుముల అశోక్ రెడ్డి, సంతనూతలపాడు శాసనసభ్యుడు విజయ్ కుమార్, కనిగిరి శాసనసభ్యుడు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ, దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూదూరి ఏరిక్షన్ బాబు తదితరులు అధికారులు పాల్గొన్నారు.



# అభివృద్ధితో పేదరిక నిర్మూలనే లక్ష్యం

**అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు, ధర్మవరంలో పీ4, విజన్ -2047పై కీలక సమావేశం**



రాప్తాడు, (చైతన్యరథం): నియోజకవర్గంలో ఓ వైపు పేదరిక నిర్మూలన చేస్తూ.. ఇంకోవైపు నియోజకవర్గ అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యంగా పని చేద్దామని అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో పీ4, రాప్తాడు నియోజకవర్గం స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ రామమోహన్, ఆర్డీఓ మహేష్‌తో పాటు నియోజకవర్గ ఎంపీడీఓలు, ఎమ్ఆర్ఓలు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి వివరించారు. ఇందులో అత్యంత ప్రధాన్యతగా జీడిపల్లి రిజర్వాయర్ నుంచి శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని పేరూరు రిజర్వాయర్ వరకు 54 కి.మీ.ల సాగునీటి కాలువ, సోమరవాండ్ల పల్లి రిజర్వాయర్ నిర్మాణం ముఖ్యమైందన్నారు. గత ప్రభుత్వంలో ఇది పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఆత్మకూరు, కనగానపల్లి, రామగిరి మండలాల పరిధిలో 1011.08 ఎకరాల భూమిని సేకరించగా ఇందులో కేవలం 95.16 ఎకరాలకు 5.20 కోట్ల రూపాయలు రైతులకు అందిందని.. మిగిలిన 915.92 ఎకరాలకు నేటి ధరల ప్రకారం చెల్లించాల్సి ఉందన్నారు. చెన్నేకొత్తపల్లి, పులేటిపల్లి, నాగసముద్రం గ్రామాల మధ్యలో రైతులకు చెందిన, ఎలాంటి పంటలు సాగు చేయని సుమారు 4 వేల ఎకరాల బీడు భూములున్నాయని.. ఈ భూముల్లో హార్టీకల్చర్ హబ్, సోలార్ హబ్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం కనగానపల్లి మండలంలో సోలార్ పవన విద్యుత్ పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. కనగానపల్లి మండలం, దాదులూరు గ్రామం, జాతీయ రహదారి సమీపంలో సుమారు వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని.. వాటిలో పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలన్నారు. గోరుచిక్కుడు పరిశ్రమకోసం నిర్మించిన నిర్మాణాలను ఉపయోగంలోకి తేవాలని, రామగిరి బంగారు గనులను తెరిపించి స్థానికులకు ఉపాధి కల్పించడం, రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలలో నెలకొన్న తీవ్ర త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ఒక ప్రత్యేక త్రాగునీటి పథకాన్ని మంజూరు చేయాల్సి ఉందన్నారు.

రాప్తాడు ఆటో నగర్ నందు మౌలిక సదుపాయాలు కల్పించాలని, పండమేరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని, నడిమివంక రక్షణ గోడ నిర్మించేలా, రైతులకు, చేతి వృత్తుల వారికి ఉపయోగపడేలా పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికలను వివరించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన పీ4 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. నియోజకవర్గ పరిధిలో పేద కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇలాంటి కుటుంబాలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శులను గుర్తించాల్సి ఉందన్నారు. నియోజకవర్గానికి చెందిన చాలా మంది దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని అలాంటి వారికి కార్యక్రమాన్ని వివరించి.. పేద కుటుంబాల ఉన్నతి కోసం పని చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# పీపీపీ మోడల్లో ఓల్డ్ టౌన్ మార్కెట్ పునర్నిర్మాణం

**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి, పాల్గొన్న అబ్జర్వర్లు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ**

అనంతపురం, (చైతన్యరథం): నగరంలోని ఓల్డ్ టౌన్ మార్కెట్‌ను పీపీపీ మోడల్ లో పునర్నిర్మాణం చేపట్టనున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో మార్కెట్ విషయంలో మాట ఇచ్చి తప్పారని ఇప్పుడు ఆ మార్కెట్ ను ఆధునీకరించే బాధ్యతలను తీసుకున్నట్లు చెప్పారు. ఆయన ఇవాళ నగరంలోని 12వ డివిజన్ లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. అబ్జర్వర్లు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. సంక్షేమ పథకాలు ఎంత మేర అందాయి..నగరంలో అభివృద్ధి పై ప్రజాస్పందనను తెలుసుకున్నారు. గత ఐదేళ్లలో మా ఇంటి వద్దకు ఏ నాయకుడు రాలేదని.. మా సమస్యల గురించి పట్టించుకోలేదన్నారు. తొలిసారి మా ఇంటి వద్దకు వచ్చి పలకరిస్తున్నారంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా ప్రజలు మాకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారని ఇప్పటికే మెగా డీఎస్సీ, అన్నా క్యాంటీన్ లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని పాఠశాలల ప్రారంభం రోజే తల్లికి వందనం పథకాన్ని ఇచ్చారన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో చేసిన అప్పులను చెల్లిస్తూ ఏడాదిలోని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. ఏడాదిలోనే 9.50 లక్షల కోట్ల పెట్టుబడులు, 8.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చారన్నారు. గతంలో అమరావతితో మూడుముక్కల ఆటాడుకున్నారని విమర్శలు చేశారు. ఇప్పుడు 40 వేల కోట్లతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. 2027 కల్లా పోలవరం నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. అనంతపురం నగరంలో తొలి ఏడాదిలోనే 118 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించామన్నారు. అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డ్ లో చెత్త లేకుండా చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ కార్పొరేటర్ జనబలం బాబా, 12 వ డివిజన్ నాయకులు మాజీ కార్పొరేటర్ రంగాచారి, కరిముల్లా, బాలా, మల్లి, ప్రభాకర్, మౌల, నాగరాజు, టిడిపి సీనియర్ నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, సింగవరం రవి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణ, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, కార్పొరేటర్ బాలాంజినేయులు, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, సరళ, పావురాల శేఖర్, డీలర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు గోళ్ళ సుధాకర్ నాయుడు, టిఎన్టియుసి నగర అధ్యక్షుడు పూల భాష, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, వడ్డే భవాని, బండి కాశీ విశ్వనాథ్, లక్ష్మీ నాయుడమ్మ, చరిత, ఇస్మాయిల్, కంతాదేవి, శ్రీనివాస్ గౌడ్, ఆటో హబ్ దాదు, రమాదేవి, కట్టుబడి బాబాజీ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## పుట్టపర్తిలో ఇంటింటికీ టీడీపీ

పుట్టపర్తి, (చైతన్యరథం): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండలం బండ్లపల్లి పంచాయతీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటికి పరిష్కారం చూపారు.



## సీఎం రాకకు పకడ్బందీ ఏర్పాట్లు

**సమీక్షించిన భూపేష్‌రెడ్డి**

జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలతో భూపేష్ సుబ్బరామిరెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జమ్మలమడుగు నియోజవర్గానికి విచ్చేస్తున్న సందర్భంగా, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జులు త్వరగా డోర్ టు డోర్ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకుని పూర్తి చేయవలసిందిగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




**బండ్లపల్లి ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షుడిగా ఎంపికైన శంకర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



**ధర్మవరం నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా మీ సమస్య - మా బాధ్యత అనే కార్యక్రమంలపాల్గొన్న పరిటాల శ్రీరామ్**

# విశ్వసనీయతకు మారుపేరు మోదీ

**- గ్లోబల్ లీడర్ సర్వేలో వెల్లడి**



ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని నరేంద్ర మోదీ నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన గ్లోబల్ లీడర్ సర్వేలో ఇది వెల్లడయింది. ఈ విషయాన్ని తెలుపుతూ భాజపా నేత అమిత్ మాలవీయ ఎక్స్ పోస్టు పెట్టారు. భారతీయులతో పాటు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నాయకుడిగా ప్రధాని మోదీ అగ్రస్థానంలో నిలిచారని మాలవీయ పేర్కొన్నారు. భారత్ సురక్షితమైన చేతుల్లోనే ఉందన్నారు. ఈ ఏడాది జూలై 4-10 మధ్య మార్నింగ్ కన్సల్ట్ ఈ సర్వే నిర్వహించింది. అందులో ప్రపంచంలో అత్యంత విశ్వసనీయత కలిగిన నాయకుడిగా 75శాతం మద్దతుతో మోదీ మొదటిస్థానంలో నిలిచారు. 57శాతంతో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యుంగ్ రెండో స్థానంలో ఉన్నారు. అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలి, కెనడా ప్రధాని మార్క్ కార్నీ తదితరులు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇక, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 41శాతంతో ఎనిమిదో స్థానంలో నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ కలిగిన నేతగా మోదీ పలుమార్లు తొలిస్థానంలో నిలిచారు. 2021 సెప్టెంబరులో మార్నింగ్ కన్సల్ట్ నిర్వహించిన సర్వేలో ప్రధానికి 70శాతం మద్దతు లభించింది. 2022 ప్రారంభంలో 71 శాతంతో అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత ఏప్రిల్, సెప్టెంబర్, డిసెంబర్లలో నిర్వహించిన సర్వేల్లో 76శాతం మద్దతు దొరికింది. 2034 ఫిబ్రవరిలో 78శాతంతో మరోసారి అగ్రస్థానానికి చేరుకొన్నారు.

# మహారాష్ట్ర నుంచి ఐటీ పార్కులు పరుగో పరుగు

**కలకలం రేపిన మహారాష్ట్ర డీసీఎం అజిత్ పవార్**



మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. నిర్వహణ లోపం వల్లే హింజెవాడిలోని ఐటీ పార్క్ హైదరాబాద్, బెంగళూరుకు తరలిపోతోందంటూ ఆయన నోటి మాటలువైరల్‌గా మారాయి. ఇంతకీ ఏం జరిగిందంటే.. అజిత్ పవార్ శనివారం ఉదయం పుణె సమీపంలోని పింప్రి చింద్వాడ్‌లోని పలు ప్రాంతాలను పరిశీలించారు. స్థానికంగా జరుగుతోన్న పనులను గమనించారు. ఆక్రమ నిర్మాణాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో అజిత్‌తో స్థానిక సర్పంచి గణేశ్ అంబాల్కర్ మాట్లాడారు. ప్రజా సమస్యలపై మీడియా ఎదుటే ప్రశ్నించడంతో డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తంచేశారు. "మనల్ని మనమే నాశనం చేసుకుంటున్నాం. హింజెవాడి నుంచి ఐటీ పార్క్ తరలి పోతోంది. మహారాష్ట్ర నుంచి బెంగళూరు, హైదరాబాద్‌కు వెళ్లిపోతోంది. కానీ మీకు ఏ పట్టింపూ లేదు. ఇంత ఉదయం నేను ఇక్కడికి రావాల్సిన అవసరం ఏముంది..? ఇక నాకు ప్రత్యామ్నాయం ఏమీ లేదు. కఠిన చర్యలు తీసుకోవడం ఒక్కటే మిగిలిఉంది. అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. కెమెరాలను ఆపండి అంటూ మరోవైపు మీడియా వాళ్లకు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వంలో భాగమైన ఆయన ఐటీ. పార్క్ వెళ్లిపోతోందని వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మహారాష్ట్రలోని హింజెవాడిలో 2,800 ఎకరాల్లో రాజీవ్ గాంధీ ఐటీ పార్క్ ఉంది. అందులో 800 కంపెనీలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి.

# సైనికులకు న్యాయ సహాయ పథకం

**నల్సా వీర్ పరిహార్ యోజనతో సేవలు**



కుటుంబాలకు దూరంగా.. ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా దేశ సరిహద్దుల్లో ఉండి సైనికులు నిర్విరామంగా విధులు నిర్వర్తిస్తుంటారు.. శత్రుమూకలను అడ్డుకుంటూ ప్రజలను కంటికిరెప్పలా కాపు కాస్తారు. వారికోసం కేంద్ర ప్రభుత్వం వినూత్న సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. నల్సా వీర్ పరివార్ సహాయతా యోజన 2025 పేరుతో సైనికుల కుటుంబాలకు న్యాయసహాయం అందించనుంది. జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో జస్టిస్ సూర్యకాంత్ ఈ పథకాన్ని ప్రారంభించారు. ఆయన ప్రస్తుతం నల్సా (నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ)కి ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా ఉన్నారు. ఇక కార్యక్రమానికి కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా హాజరయ్యారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత కేంద్రం ఈ పథకంపై ఆలోచన చేసిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. సరిహద్దుల్లో వీరోచితంగా పోరాడుతున్న సైనికులకు న్యాయవ్యవస్థ నుంచి సహాయం అందాలని జస్టిస్ సూర్యకాంత్ భావించారని పేర్కొన్నాయి. ఈ పథకం ద్వారా సైనికులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించనున్నారు. జవాన్లు కఠినమైన భౌగోళిక ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తుంటారు. వారికి తరచూ సెలవులు దొరికే పరిస్థితి ఉండదు. అలాంటప్పుడు కుటుంబ ఆస్తిపాస్తులు, గృహసంబంధమైన వివాదాల విషయమై కోర్టు విచారణకు హాజరవడం వారికి వీలుకాదు. ఈ విచారణలకు ఎలాంటి ఆటంకం కలగకుండా కొనసాగేలా ఈ స్కీమ్ కింద నల్సా ఏర్పాటు చేస్తుంది. సైనికుల తరఫున కేసుల్ని ముందుకు తీసుకెళ్తుంది. బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్‌లకు కూడా ఈ సహాయం అందుతుంది.

# రాజస్థాన్ సీఎంవోకు బాంబు బెదిరింపులు

**ముమ్మరంగా తనిఖీలు - ఆగంతకుల కోసం దర్యాప్తు**



రాజస్థాన్‌లో సీఎం కార్యాలయంతో పాటు జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి గుర్తుతెలియని వ్యక్తుల నుండి బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. ఇ-మెయిల్ ద్వారా ఈ బెదిరింపులకు పాల్పడ్డారని అధికారులు తెలిపారు. గంట లేదా రెండు గంటల్లో సీఎం కార్యాలయం, విమానాశ్రయంలో బాంబు పేలుళ్లు సంభవిస్తాయని, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండండి అంటూ ఆ మెయిల్స్‌లో దుండగులు పేర్కొన్నట్లు తెలిపారు.

బాంబు బెదిరింపుల నేపథ్యంలో భద్రతా సిబ్బంది అప్రమత్తం అయ్యారు. సీఎం కార్యాలయంతో పాటు ఎయిర్పోర్టులో యాంటీ బాంబు స్క్వాడ్, పోలీసు, అగ్నిమాపక సిబ్బంది చేరుకొని ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. రెండు చోట్లా ఎలాంటి అనుమానాస్పద వస్తువుల జాడ కనిపించకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. శనివారం ప్రభుత్వ సెలవు కావడంతో సీఎం కార్యాలయంలో పరిమిత సంఖ్యలో అధికారులు, సిబ్బంది మాత్రమే ఉన్నారు. వెంటనే వారిని అక్కడి నుంచి ఖాళీ చేయించినట్లు పోలీసులు తెలిపారు. నకిలీ ఇ-మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందో? ఆగంతకులను గుర్తించడానికి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పోలీసు కాని పోలీసు

**పైసా జీతం తీసుకోకుండా 32 ఏళ్ళుగా ట్రాఫిక్ విధులు**



దేశ రాజధాని ఢిల్లీలోని అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఒకటైన సీలంపూర్ జంక్షన్, ఉదయాన్నే 8 గంటలకు అక్కడకు ఓ బక్కపల్చని వృద్ధుడు వస్తారు. ట్రాఫిక్ యూనిఫామ్ వేసుకుని వచ్చిపోయే వాహనాల రద్దీని క్రమబద్ధీకరిస్తారు. ఆయనను చూసి ఈ వయసులోనూ రిటైర్మెంట్ తీసుకోకుండా పనిచేస్తున్న ట్రాఫిక్ పోలీసు అని అనుకుంటారు ఎవరైనా... కానీ, ఆయన పోలీసు కానీ పోలీసు. 32 ఏళ్ళుగా పైసా జీతం తీసుకోకుండా ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్న శ్రమజీవి. ఆయనే 72 ఏళ్ల గంగారామ్. ఢిల్లీకి చెందిన గంగారామ్ గత మూడు దశాబ్దాలుగా సీలంపూర్ జంక్షన్లో ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన ట్రాఫిక్ పోలీసు ఉద్యోగి కానప్పటికీ ప్రతి రోజూ ఉదయం 8 గంటలకే జంక్షన్ వద్దకు వచ్చేస్తారు. రాత్రి 8 గంటల వరకు అక్కడే వాహనాల రద్దీని నియంత్రిస్తుంటారు.. కనీసం వాలంటీర్ గానూ ఆయనను అధికారులు నియమించుకోనప్పటికీ ప్రతి రోజూ స్వచ్ఛందంగా ఈ విధులు నిర్వర్తిస్తున్నారు.

**కన్న కొడుకు దూరమవ్వడంతో...**

గంగారామ్ దంపతులకు ఒక కుమారుడు. తండ్రీ కొడుకులు ఇద్దరూ కలిసి స్థానికంగా ఓ రిపేర్ షాప్ పెట్టుకున్నారు. టీవీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు మరమ్మతు చేసేవారు. చాలా సంవత్సరాల క్రితం ఇదే సీలంపూర్ జంక్షన్లో తన కుమారుడు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. ఒక్కగానొక్క కొడుకు దూరమవ్వడంతో ఆ బాధ తట్టుకోలేక గంగారామ్ భార్య కూడా కన్నుమూశారు. అప్పటి నుంచి గంగారామ్ ఒంటరయ్యారు. అయితే, తనలాగ ఇంకో కుటుంబం ప్రియమైన వారిని కోల్పోయి బాధ అనుభవించకూడదని అప్పుడే నిశ్చయించుకున్నారు. అప్పటి నుంచి గత 32 ఏళ్ళుగా తన కొడుకును కోల్పోయిన ఇదే సీలంపూర్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ విధుల్లోకి దిగారు. మామూలుగా ట్రాఫిక్ పోలీసుల మాదిరిగానే తెల్ల చొక్కా ధరించి తలపై టోపీ, మెడలో విజిల్ వేసుకుని వచ్చిపోయే వాహనాలను క్రమబద్ధీకరిస్తుంటారు. ఈ జంక్షన్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తనవంతు ప్రయత్నం చేస్తున్నారు. కొవిడ్ సమయంలోనూ ఇంట్లో ఉండకుండా ట్రాఫిక్ కూడలి వద్దే ఉండేవారు. ఆయన సేవలను గుర్తించిన ఢిల్లీ పోలీసు విభాగం 2018లో ట్రాఫిక్ సెంటినల్గా నియమించింది. యూనిఫారం, ఐడీ కార్డు అందజేసింది. పోలీసు విభాగం నుంచి వచ్చే ఆ కొద్ది మొత్తంతో కాలం వెళ్లదీస్తున్నారు. ఇటీవల గంగారామ్ గురించి తెలుసుకుని 'ఇన్స్టెంట్ బాలీవుడ్ అనే సోషల్ మీడియా పేజీ కథనం ప్రచురించింది. అప్పటి నుంచి ఆయన నెట్టింట వైరల్‌గా మారారు. ఈ తాత కథ తెలుసుకుని నెటిజన్ల హృదయాలు

# కృష్ణ భగవానుడికి వెండి తుపాకీ బహుమానం

**తొలిసారి దేవుడికి అరుదైన కానుక**




రాజస్థాన్లోని చిత్తోడ్‌గఢ్ జిల్లాలోని ప్రసిద్ధ సావరియా సేఠ్ ఆలయంలో మూలవిరాట్టుగా వెలసిన శ్రీకృష్ణుడికి ఓ అజ్ఞాత భక్తుడు వెండి రివాల్వరు. తుపాకీ గుండు కానుకగా సమర్పించాడు. ఈ రెండూ కలిపి దాదాపు అర కిలో ఉన్నాయి. వీటితోపాటు రెండు వెండి వెల్లుల్లిపాయలను కూడా హుండీలో వేశాడు.

దేవునికి ఓ ఆయుధాన్ని కానుకగా సమర్పించడం ఇదే మొదటిసారని ఆలయ ఛైర్మన్ జానకీదాస్ తెలిపారు. గతేడాది రాజస్థాన్లో వెల్లుల్లి ధర భారీగా పెరిగింది. బహుశా ఎవరైనా రైతు వెల్లుల్లి పంటతో భారీ లాభాలు ఆర్జించి స్వామివారికి ఇలా సమర్పించి ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ ఆలయానికి వచ్చే భక్తులు విభిన్నమైన కానుకలు సమర్పించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో వెండి పెట్రోల్ పంపు, విమానం, ట్రాక్టరు, ల్యాప్టాప్, ఐఫోన్ల వంటి కానుకలు వచ్చాయి. ఇక్కడ శ్రీకృష్ణుడిని సంపదకు అధిపతిగా 'సేఠ్' అని పూజిస్తారు.

# భారత్ మాకు క్లోజ్ ఫ్రెండ్

### మాల్దీవుల అధ్యక్షుడు మోహమ్మద్ మొయిజ్జు ప్రకటన - స్నేహబంధం పునరుద్ధరణకు ద్వీప దేశం తహతహ



నాడు 'ఇండియా ఔట్' విధానంతో భారత్‌తో ఘర్షణ పడిన మాల్దీవులు ఇప్పుడు న్యూఢిల్లీతో వ్యూహాత్మక స్నేహబంధాన్ని పునరుద్ధరించుకునేందుకు ఆరాటపడుతోంది. భారత్ తమకు అత్యంత విశ్వసనీయమైన భాగస్వామి అని, మిత్ర దేశమని మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు కొనియాడారు. మాల్దీవుల పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అనంతరం మొయిజ్జు ఈ వ్యాఖ్యలు చేశారు. "సుదీర్ఘకాలంగా మాల్దీవులకు భారత్ సన్నిహిత, విశ్వసనీయ భాగస్వామిగా నిలుస్తోంది. భద్రత, వాణిజ్యం, ఆరోగ్య సంరక్షణ, విద్యవంటి విస్తృత రంగాల్లో ఇరుదేశాల మధ్య పరస్పర సహకారం కొనసాగుతోంది. ఎలాంటి విపత్తులు, సంక్షోభాల సమయంలోనైనా మా ద్వీప దేశానికి భారత్ అండగా నిలిచింది. వేగంగా స్పందించి ఆపన్నహస్తాన్ని అందించింది" అని మొయిజ్జు ప్రశంసించారు. తమ దేశ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీకి మాల్దీవులు అధ్యక్షుడు అధికారిక విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మోదీ నాయకత్వాన్ని కొనియాడారు. 4,078 రోజులపాటు ప్రధాని పదవిలో కొనసాగుతుండటం అనేది చిరస్మరణీయ మైలురాయిగా అభివర్ణించారు. "ప్రజాసేవపై మీకున్న నిబద్ధత, దేశ ప్రజల పురోగతి, శ్రేయస్సుపై మీకున్న అంకితభావానికి ఈ మైలురాయి నిదర్శనం" అని ముయిజ్జు ప్రశంసలు కురిపించారు.

అంతకుముందు ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పరస్పర విశ్వాసమే ప్రాతిపదికగా భారత్, మాల్దీవుల మైత్రి సాగుతోందని తెలిపారు. రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో ఈ ద్వీప దేశానికి అండగా ఉంటామన్నారు. భారత్ 'పొరుగు వారికి ప్రాధాన్యం' విధానంలో మాల్దీవులకు ముఖ్యస్థానం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోదీ మాల్దీవుల దేశానికి రూ.4,850 కోట్ల రుణాన్ని ప్రకటించారు. ఈ పర్యటనలో భాగంగా శనివారం మాల్దీవులు స్వాతంత్ర్య దినోత్సవంలో ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

# అగ్నికి ఆజ్యం పోయొద్దు

### చైనాకు అమెరికా హెచ్చరిక - గట్టిగా ప్రతిస్పందించిన చైనా



రష్యా సైనిక సామర్థ్యాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఏవిధంగా సహాయపడినా సహించేది లేదన్న అమెరికా తన దోరణిని కొనసాగిస్తోంది. తాజాగా.. ఐక్యరాజ్య సమితి వేదికగా అమెరికా, చైనాల మధ్య మాటల యుద్ధం నడిచింది. ఉక్రెయిన్‌పై రష్యా చేస్తోన్న దాడులకు ఉపయోగపడే వస్తువులను ఎగుమతులు చేయడం ఆపేయాలంటూ బీజింగును అమెరికా మరోసారి హెచ్చరించింది. దీనికి బీజింగ్ గట్టిగా కౌంటర్ ఇచ్చింది. శుక్రవారం ఐరాసలో భద్రతామండలి సమావేశం జరిగింది. ఈక్రమంలో అమెరికా తాత్కాలిక రాయబారి డోరతీ షియా మాట్లాడుతూ.. ఉక్రెయిన్‌కు వ్యతిరేకంగా ఉపయోగించే డ్రోన్లు, క్షిపణులలో ఉపయోగించే భాగాలతో సహా రష్యా సైనిక సామర్థ్యాలకు దోహదపడే ఎగుమతులు నిలిపివేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైనా పేరును ప్రత్యేకంగా ప్రస్తావించారు. దీని కారణంగా డ్రోన్, క్షిపణిదాడులు మరింత తీవ్రతరమయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు. సంఘర్షణను అరికట్టేందుకు చేస్తోన్న ప్రయత్నాలను ఇది బలహీనపరుస్తుందన్నారు. ఈసందర్భంగా శాంతి నెలకొల్పాలనే ఉద్దేశం చైనాకు నిజంగా ఉంటే మాస్కో దూకుడుకు ఆజ్యం పోయడం మానేయాలని హెచ్చరించారు.

కాగా.. ఈ ఆరోపణలను చైనా తిప్పికొట్టింది. ఆ దేశ డిప్యూటీ రాయబారి గెంగ్ షువాంగ్ మాట్లాడుతూ.. 'ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని చైనా ప్రారంభించలేదు. సంఘర్షణలో భాగం కాలేదు. ప్రాణాంతక ఆయుధాలను ఎప్పుడూ అందించలేదు. డ్రోన్లతో సహా పలు వస్తువుల ఎగుమతులపై కఠిన వైఖరితోనే ఉన్నాం. కీవ్ సమస్యపై అమెరికా నిందలు వేయడం మాని.. శాంతిచర్చల్లో సరైన పాత్ర పోషించండి' అని కౌంటర్ ఇచ్చారు. దీనికి ముందు రాయిటర్స్ తన కథనంలో పశ్చిమదేశాల ఆంక్షలు పడకుండా చైనా రహస్యంగా రష్యాకు ఆయుధాలు తరలించిందని పేర్కొంది.

# పాలస్తీనాను దేశంగా గుర్తిస్తాం

### 'ఎక్స్' వేదికపై ఫ్రాన్స్ అధ్యక్షుడి ప్రకటన - తీవ్రంగా ఖండించిన ఇజ్రాయెల్, అమెరికా

పాలస్తీనాను ఒక దేశంగా గుర్తిస్తామని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ప్రకటించడం సంచలనమైంది. గాజాలో ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులపై ప్రపంచవ్యాప్తంగా ఆగ్రహం వెల్లువెత్తుతుండటం తెలిసిందే. ఈ కీలక సమయంలో మెక్రాన్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెడుతూ.. సెప్టెంబరులో జరిగే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని పేర్కొన్నారు. "పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పడానికి చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాం. పాలస్తీనాను దేశంగా గుర్తిస్తాం" అని అందులో పేర్కొన్నారు. మెక్రాన్ నిర్ణయాన్ని పాలస్తీనా అథారిటీ స్వాగతించింది. "మీ నిర్ణయానికి కృతజ్ఞతలు. మీ వైఖరి అంతర్జాతీయ చట్టాలపై ఫ్రాన్స్ నిబద్ధతను తెలియజేస్తుంది" అని కొనియాడింది. అయితే, ఫ్రాన్స్ నిర్ణయాన్ని ఇజ్రాయెల్, అమెరికా తీవ్రంగా ఖండించాయి. "ప్రస్తుత పరిస్థితుల్లో పాలస్తీనా దేశం ఏర్పరచడమంటే.. మా దేశాన్ని నిర్మూలించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లే"నని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వ్యాఖ్యానించారు. "మీ అర్థరహిత నిర్ణయం హమాస్ ప్రచారానికే ఉపయోగపడుతుంది. శాంతికి ఆటంకం కలిగిస్తుంది" అని అమెరికా ప్రతిస్పందించింది.



# పాక్.. మళ్లీ పాత పాట

### భారత్‌తో చర్చలకు సిద్ధమేనని ప్రకటన
### 'అర్థవంతమైన' చర్చలంటూ తలబిరుసు మెలిక



ఆపరేషన్ సిందూర్ దెబ్బకు కాళ్లబేరానికి వచ్చిన పాకిస్థాన్‌కు తలబిరుసు మాత్రం తగ్గడం లేదు. ఒకవైపు సీమాంతర ఉగ్రవాదానికి కాలుదువ్వుతూనే.. భారత్‌తో చర్చలకు సిద్ధమంటూ అంతర్జాతీయ వేదికలపై ఊకదంపుడు ఉపన్యాసాలిస్తోంది. తాజాగా పాక్ ఉపప్రధాని, విదేశాంగ మంత్రి ఇషఖ్ దార్ అదే తరహా వ్యాఖ్యలు చేశారు. చర్చల విషయంలో న్యూఢిల్లీ తుది నిర్ణయం తీసుకోవాలని, ఆ దేశ అధికారిక స్పందన కోసం తాము ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. "వాణిజ్యం, ఆర్థిక సహకారం, ఉగ్రవాదంపై పోరాటం... ఇలా ప్రతి అంశంలో భారత్‌తో కలిసి పనిచేసేందుకు పాక్ సిద్ధంగా ఉంది. ఆ చర్చలు అర్థవంతంగా ఉండాలి" అని మాట్లాడారు. అయితే, కశ్మీర్ అంశం, సరిహద్దు భద్రత, ఆర్థిక సంబంధాల్లో ఉన్న ఆందోళనలపై గతంలోని విధివిధానాల ఆధారంగానే చర్చలు ఉండాలని నిబంధనలు పెట్టడం గమనార్హం.

పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తదితర పరిణామాలతో ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గతంలో భారత్‌తో శాంతి చర్చల విషయాన్ని ప్రస్తావించారు. చర్చలకు సిద్ధమంటూనే కశ్మీర్, ఉగ్రవాదం, వాణిజ్యం, జల వివాదం సహా అన్ని సమస్యలపై ఇరు దేశాలు చర్చించాలంటూ షరతు విధించారు.

పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'ను అమెరికా ఇటీవల ఉగ్రసంస్థగా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై కూడా ఇషఖ్ దార్ మాట్లాడుతూ.. "టీఆర్ఎఫ్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించే అధికారం అమెరికాకు ఉంది. దీనిపై మాకు ఎలాంటి అభ్యంతరాలు లేవు. వారి ప్రమేయం ఉందనే ఆధారాలు ఉంటే అలా చేయొచ్చు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం" అని పేర్కొన్నారు.

# అలాగైతే ఇక యద్ధమే!

### కంబోడియాకు థాయ్‌లాండ్ హెచ్చరిక
### రెండోరోజూ ఘర్షణలు: 15మంది మృతి



సరిహద్దు వివాదం కారణంగా కంబోడియా, థాయిలాండ్ దేశాల మధ్య రాజుకున్న ఘర్షణ రెండోరోజూ కొనసాగింది. పరిస్థితులు ఇలాగే ఉంటే పూర్తిస్థాయి యుద్ధానికి దారితీయవచ్చని థాయ్ ప్రధాని పుంథామ్ వెచయాచాయ్ హెచ్చరించారు. ఈ అంతర్జాతీయ ఘర్షణలో ఇప్పటి వరకు థాయ్లాండ్లో 14మంది, కంబోడియాలో ఒకరు మృతి చెందారు. మృతుల్లో అత్యధికంగా సామాన్య ప్రజలున్నారు. ఇరుదేశాల సైన్యాలు పరస్పరం తేలికపాటి ఆయుధాలు, శతఘ్నులు, రాకెట్లతో దాడి చేసుకున్నాయి. సరిహద్దు వెంబడి మందుపాతర పేలిన కారణంగా ఐదుగురు థాయ్ సైనికులు గాయపడటంతో ఘర్షణ మొదలైంది. దీంతో థాయ్‌లాండ్, కంబోడియాలో ఉన్న తన రాయబారిని ఉపసంహరించుకుందని థాయ్ రక్షణ శాఖ ప్రతినిధి వెల్లడించారు. తదనంతరం సాగిన దాడులు ప్రతిదాడుల్లో థాయ్‌లాండ్‌లో ఒక సైనికుడు, 13మంది సామాన్యులు మరణించారు. తమ దేశంలో ఒకరు మృతి చెందినట్లు కంబోడియా శుక్రవారం ధ్రువీకరించింది. సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరు దేశాల్లో వేలాది ప్రజలు సహాయ శిబిరాలకు పరుగులు తీశారు. అమెరికా, చైనా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్ సహా ఈయూ దేశాలు, ఐక్యరాజ్య సమితి (ఐరాస), పలు ఆసియా దేశాలు ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలపై ఆందోళనను వ్యక్తం చేశాయి. శాంతి చర్చలకు పిలుపునిచ్చాయి. మరోవైపు.. థాయ్ కంబోడియా సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరు దేశాల సరిహద్దు వెంబడి ఉన్న రాష్ట్రాల్లో ప్రయాణించొద్దని భారతీయ పౌరులకు థాయ్‌లాండ్‌లోని భారత రాయబార కార్యాలయం సూచనలు జారీ చేసింది.

# మాంచెస్టర్‌లో భారత్ ఎదురీత

- నాలుగో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో 174/2
- ఇంకా 137 పరుగుల లోటులోనే
- ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ స్కోరు 669
- 311 పరుగుల భారీ ఆధిక్యం

మాంచెస్టర్: అండర్సన్–టెండూల్కర్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్‌లో భారత్ ఎదురీదుతోంది. 311 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ శనివారం నాలుగోరోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. క్రిస్ వోక్స్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే స్కోరు బోర్డు మీద పరుగులేమీ లేకుండానే భారత్ రెండు వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ యశస్వి జైశ్వాల్ నాలుగు బంతులు ఎదుర్కొని పరుగులేమీ చేయకుండానే ఔటవగా, వన్‌డౌన్‌లో వచ్చిన సాయి సుదర్శన్ ఎదుర్కొన్న తొలిబంతికే ఔటయి గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. తరువాత మరో ఓపెనర్ కేఎల్ రాహుల్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్.. మరో వికెట్ పడకూడదనే పట్టుదల, దృఢ సంకల్పంతో ఆడి ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. వీరి భాగస్వామ్యాన్ని విడగొట్టేందుకు ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ బౌలర్లను మార్చిమార్చి రంగంలోకి దింపినా ఫలితం లేకపోయింది. ఆట ముగిసే సరికి రాహుల్ 87 (210 బంతులు 8 ఫోర్లు), గిల్ 78 (167 బంతులు 10 ఫోర్లు) పరుగులతో ఉన్నారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 174 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇంగ్లాండ్




తొలి ఇన్నింగ్స్ స్కోరు కన్నా భారత్ ఇంకా 137 పరుగులు వెనుకబడి ఉంది. ఈ పరిస్థితుల్లో మ్యాచ్ చివరిరోజు ఆదివారం మొత్తం ఆడి డ్రా చేసుకోవటం భారత్‌కు పెద్ద సవాలే. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లు జరగగా భారత్ రెండింటిలో ఓడి 1–2తో వెనుకబడి ఉంది. ఈ మ్యాచ్ డ్రా చేసుకోలేని పక్షంలో 1–3తో సిరీస్ కోల్పోయే ప్రమాదం ఉంది.

**స్టోక్స్ అద్భుత శతకం**

అంతకు ముందు నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 669 పరుగులకు ఆలౌటైంది. 544/7తో నాలుగో రోజు, శనివారం ఆటను ప్రారంభించిన ఇంగ్లాండ్ మరో 125 రన్స్ చేసి మిగతా మూడు వికెట్లు కోల్పోయింది. ఈ క్రమంలోనే 311 పరుగుల భారీ ఆధిక్యాన్ని సంపాదించింది. 77 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో క్రీజులోకి వచ్చిన బెన్ స్టోక్స్ (141, 198 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సులు) శతకం చేశాడు. బ్రెడన్ కార్స్ (47, 54 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు) రాణించాడు. లియామ్ డాసన్ (26) పరుగులు చేశాడు.



మిగతా బ్యాటర్లు జో రూట్ (150, 248 బంతుల్లో 14 ఫోర్లు) శతకం చేయగా.. ఓపెనర్లు జాక్ క్రాలీ (84, 113 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్స్), బెన్ డకెట్ (94, 100 బంతుల్లో 13 ఫోర్లు), వన్‌డౌన్ బ్యాటర్ ఓలీ పోప్ (71, 128 బంతుల్లో 7 ఫోర్లు) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా 4, జస్‌ప్రీత్ బుమ్రా 2, వాషింగ్టన్ సుందర్ 2, అంషుల్ కాంబోజ్, మహ్మద్ సిరాజ్ చెరో వికెట్ పడగొట్టారు.

ఈ మ్యాచ్లో తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు (5/72), బ్యాటింగ్‌లో సెంచరీ చేసిన బెన్ స్టోక్స్ ఓ రికార్డు అందుకున్నాడు. ఒకే టెస్టులో ఐదు వికెట్లు, సెంచరీ చేసిన ఐదో క్రికెటర్‌గా ఘనత సాధించాడు. 42 ఏళ్ల తర్వాత టెస్టుల్లో ఈ ఫీట్ నమోదు కావడం విశేషం. అంతకుముందు డెన్నీస్ అట్కిన్‌సన్ (ఆస్ట్రేలియాపై, 1955), గ్యారీ సోబర్స్ (ఇంగ్లాండ్‌పై 1966), ముస్తాక్ మహమ్మద్ (వెస్టిండీస్‌పై 1977), ఇమ్రాన్ ఖాన్ (భారత్‌పై 1983) ఈ ఘనత సాధించారు.

# భారీ ఈవెంట్లకు 'చిన్నస్వామి' సురక్షితం కాదు

భారీ ఈవెంట్లు నిర్వహించేందుకు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం సురక్షితం కాదని కమిషన్ నివేదిక వెల్లడించింది. భారత్, శ్రీలంక సంయుక్తం ఆతిథ్యంలో సెప్టెంబర్ అక్టోబర్ మధ్య జరగనున్న మహిళల వన్డే ప్రపంచ కప్‌లో టీమిండియా మూడు మ్యాచులను ఈ స్టేడియంలోనే ఆడనున్న నేపథ్యంలో కమిషన్ నివేదిక కలకలం రేపుతోంది. గత ఐపీఎల్ ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) విజయం సాధించిన అనంతరం జరిగిన తొక్కిసలాట ఘటనపై తాజాగా ఓ నివేదిక బయటకొచ్చింది. పెద్ద ఈవెంట్లను నిర్వహించేందుకు చిన్నస్వామి స్టేడియం సురక్షితమైన ప్రదేశం కాదన్నది అందులో సారాంశం. దీంతో వరల్డ్ కప్ మ్యాచ్ల నిర్వహణపై ఇప్పుడు అభిమానుల్లో సందేహాలు మొదలయ్యాయి. అదే విధంగా ఐపీఎల్–2026 మ్యాచులు కూడా ఆర్సీబీకి హెూం గ్రౌండ్ అయిన బెంగళూరులోనే జరగాల్సి ఉంది. మరి బీసీసీఐ దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

జూన్ 4న జరిగిన తొక్కిసలాట ఘటనపై జస్టిస్ జాన్ మైకెల్ డి చున్హా కమిషన్ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. స్టేడియం డిజైన్, ఆకృతి సరిగ్గా లేదనిపిస్తోంది. ప్రేక్షకులతో భారీ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇది సురక్షితం కాదని కమిషన్ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ పెద్ద ఈవెంట్లు నిర్వహించకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ సూచించినట్లు పలు కథనాలు వస్తున్నాయి.



### సెప్టెంబర్ 9 నుంచి

# యూఏఈలో ఆసియా కప్




ఆసియా కప్ నిర్వహణపై ఎట్టకేలకు సందిగ్ధత వీడింది. భారత్‌కు ఆతిథ్య హక్కులు ఉన్నప్పటికీ.. తటస్థ వేదికగా ఈ టోర్నీ జరగనుంది. యూఏఈలో సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు ఆసియా కప్ జరగనుంది. ఈ విషయాన్ని ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు మోసిన్ నక్వీ ధ్రువీకరించాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. ఈ నెల 24న బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోగా, తాజాగా వెల్లడించారు. త్వరలో పూర్తి షెడ్యూల్ విడుదల కానుంది.

# బుమ్రా బౌలింగ్‌లో కనిపించని వేగం

మాంచెస్టర్‌లో ఇంగ్లాండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్‌లో భారత్ పేసు గుర్రం జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో వేగం కనిపించలేదు. నిలకడగా 140 కి.మీ.లకు పైగా వేగంతో బంతిని విసిరే అతడి నుంచి ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో మాత్రం అలాంటి ప్రదర్శన రాలేదు. బౌలింగు సహకరించే పిచ్ అయితే బుమ్రాను అడ్డుకోవడం బ్యాటర్లకు కష్టం. పేస్‌కు అనుకూలంగా లేకపోయినా సరే తన నైపుణ్యంతో వికెట్లు తీయడం బుమ్రా ప్రత్యేకత. కానీ, ఇంగ్లాండ్ మాంచెస్టర్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్టులో మాత్రం బుమ్రా పెద్దగా ప్రభావం చూపించలేదు. ఒక్క వికెట్ తీసినప్పటికీ మొత్తం 28 ఓవర్లు వేసిన బుమ్రా 95 పరుగులు ఇచ్చాడు. అందులో ఐదు మెయిడిన్ ఓవర్లు ఉన్నాయి. ఇప్పటివరకూ ఏ టెస్టులోనూ ఇలాంటి పేస్ పతనం బుమ్రా బౌలింగ్‌లో చూడలేదు. తొలి ఇన్నింగ్స్‌లో బుమ్రా ఒక్కసారి మాత్రమే 140 కి.మీ. పైచిలుకు వేగంతో బంతి విసరడం గమనార్హం. మాంచెస్టర్‌లో బుమ్రా ఇలా ఎందుకు తక్కువ వేగంతో బౌలింగ్ చేశాడనేది అభిమానుల సందేహం.




### మహిళల చెస్ ప్రపంచకప్ ఫైనల్

# డ్రాగా ముగిసిన తొలిగేమ్

బాటుమి: జార్జియాలోని బాటుమీ నగరంలో జరుగుతున్న ఫిడే మహిళల చెస్ ప్రపంచకప్ ఫైనల్ శనివారం ఆసక్తికరంగా మొదలైంది. తెలుగమ్మాయి, గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి, దివ్య దేశముఖ్ మధ్య జరిగిన ఈ ఫైనల్లో తొలి గేమ్ డ్రాగా ముగిసింది. దివ్య తెల్లపావులతో ఆడగా.. హంపి నల్లపావులతో ఆడింది. ఆదివారం రెండో గేమ్ నిర్వహిస్తారు. అది కూడా డ్రా అయితే.. సోమవారం టై బ్రేక్ ద్వారా విజేతను నిర్ణయిస్తారు.



# బలమైన బ్యాటింగ్ కోసమే...

బ్యాటింగ్‌లో లోతు కోసమే నాలుగో టెస్ట్‌లో స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోలేదని టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ చెప్పాడు. మాంచెస్టర్ టెస్టుకు కుల్‌దీప్ యాదవ్‌ను తీసుకోకపోవటంపై భారత మేనేజ్‌మెంట్‌పై, ముఖ్యంగా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌పై అభిమానులు తీవ్ర విమర్శలు గుప్పించారు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌ను నాలుగు టెస్టులకూ దూరంగా ఉంచుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా వీటికి బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ సమాధానం ఇచ్చాడు. కుల్‌దీప్ యాదవ్ ప్రపంచ స్థాయి బౌలర్ అంటూనే.. జట్టు కూర్పు వల్లే బెంచ్‌కి పరిమితం చేయాల్సి వచ్చిందని వివరణ ఇచ్చాడు. ఇంగ్లాండ్‌పై బ్యాటింగ్ ఆర్డర్ బలంగా ఉండాల్సిన అవసరం ఉంది. లోతైన బ్యాటింగ్ ఉంటే ప్రత్యర్థులపై ఆధిపత్యం సాధించొచ్చని భావించాం. అందుకే, కుల్‌దీప్‌కుఅవకాశం ఇవ్వలేకపోయాం. అతడు ప్రపంచస్థాయి బౌలర్. ఎలాంటి పరిస్థితుల్లోనైనా బౌలింగ్ చేసి వికెట్ తీయగల సమర్థుడు. అతడిని తుది జట్టులోకి తీసుకొనేందుకు ఉన్న మార్గాలన్నింటినీ పరిశీలించాం. భవిష్యత్తులోనూ పరిగణనలోకి తీసుకుంటామని మోర్నీ వెల్లడించాడు.



# దేవరకొండకు నిరసన సెగ



హీరో విజయ్ దేవరకొండకు తిరుపతిలో నిరసన సెగ తగిలింది. గతంలో గిరిజనులను ఉద్దేశించి విజయ్ దేవరకొండ చేసిన వ్యాఖ్యలపై ఆందోళన చేపట్టారు. ఆయన కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కింగ్డమ్'. ఇప్పటికే చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ మూవీ జూలై 31న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం తిరుపతిలో ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. గతంలో విజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసగా ఈ కార్యక్రమాన్ని అడ్డుకుంటామని గిరిజన సంఘాలు హెచ్చరించాయి. గిరిజనులను ఉగ్రవాదులతో పోల్చడాన్ని వారు తప్పు పట్టారు. దీంతో ట్రైలర్ విడుదల వేడుకవద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు.



## ఆమ్లెట్ వేసి పెట్టేవాడు..

విజయ్ సేతుపతి, నిత్యామేనన్ జంటగా నటించిన 'తలైవన్ తలైవి' సినిమా జూలై 25న విడుదలైంది. ఈ చిత్రంలో విజయ్ సేతుపతి వంటమనిషి పాత్రలో నటించారు. అయితే ఆయన కేవలం నటనకే పరిమితం కాకుండా... నిజంగా చెఫ్‌గా మారి, వంటచేసి మరీ సెట్లోని వారికి వడ్డించారని నిత్యామేనన్ తెలిపారు. "సినిమా చిత్రీకరణలో భాగంగా ఏర్పాటు చేసిన పెనం ఉంచిన స్టవ్ ఎప్పుడూ వెలిగే ఉండేది. దీంతో షూటింగ్ గ్యాప్‌లో విజయ్ సేతుపతి పరోటాలు ఎలా వేయాలో నేర్చుకున్నారు. అలాగే ఆయన మా అందరి కోసం వాటిని సిద్ధం చేసి ఇచ్చారు. వంటలోనూ పలు ప్రయోగాలు చేశారు. అలా సిద్ధం చేసిన వంటకాలను నాతో తినిపించారు కూడా' అని సినిమా చిత్రీకరణ నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. "అలాగే ఎప్పుడైనా నాకు ఆకలిగా ఉందని చెబితే.. సేతుపతి వెంటనే.. 'నీకు ఆమ్లెట్ కావాలా?' అని అడిగేవారు. అక్కడితో ఆగకుండా.. నేరుగా పెనం దగ్గరకు వెళ్లి నా కోసం వంట చేయడం ప్రారంభించేవాడు' అని చెప్పుకొచ్చారు. ఈ సినిమాలో ఆలయం చుట్టూ నిర్మించిన సెట్ గురించి కూడా ఆమె మాట్లాడారు. 'మేం షూటింగ్ పూర్తైన తర్వాత సెట్ తొలగించిన ఆ ప్రదేశానికి వెళ్లడానికి ఇష్టపడలేదు. సెట్ లేకుండా ప్రాంతమంతా ఏదో వెలితిగా అనిపించింది. నేను కొన్ని రోజుల తర్వాత ఆ ఆలయాన్ని సందర్శించడానికి వెళ్లాను. సెట్ లేకపోవడం బాధ కలిగించింది. నిజానికి మేమంతా దాంతో కనెక్ట్ అయిఉన్నాం' అని నిత్యామేనన్ ఆ సెట్‌తో చిత్రబృందానికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

## మిరాయ్.. సింగిల్ అదిరింది



'మిరాయ్' అంటూ తెరపై తేజ సజ్జా సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు. రితికా నాయక్ కథానాయిక. కార్తీక్ ఘట్టమనేని దర్శకుడు. మంచు మనోజ్ విలన్. 2డీ, 3డీ ఫార్మేట్లలో.. మొత్తం 8 భాషల్లో ఈ చిత్రం సెప్టెంబరు 5న విడుదలవుతోంది. ప్రమోషన్స్‌లో భాగంగా శనివారం ఫస్ట్ సింగిల్ విడుదల చేశారు.

'వైబ్ ఉంది బేబీ' అంటూ సాగే పాటకు కృష్ణకాంత్ లిరిక్స్ అందిస్తే.. అర్మాన్ మాలిక్ ఆలపించారు. తేజ సజ్జ హను-మాన్ లాంటి సెన్సేషనల్ హిట్ తర్వాత మళ్లీ అదే తరహాలో ఒక యూనివర్సల్ కాన్సెప్ట్‌తో వస్తున్న చిత్రమిది. హను-మాన్ సంగీత దర్శకుడు గౌర హరి ఇచ్చిన ఫస్ట్ సింగిల్ మంచి క్యాచీగా ఎంజాయ్ చేసేలా ఉంది. మధ్యలో 'వైబ్ ఉందిలే బేబీ' అనే బీట్ అర్మాన్ మాలిక్ వాయిస్‌లో వింటేజ్ స్టయిల్ సాంగ్‌ని తలపించింది. పాటలో తేజ సజ్జ స్టైలిష్‌గా కనిపించాడు. తన డాన్స్ మూమెంట్స్‌లో గ్రేస్‌తో ఆకట్టుకున్నాడు. హీరోయిన్ రితిక గ్లామర్‌తో ఆకట్టుకుంది. ఓవరాల్‌గా మిరాయ్‌నుంచి ఫస్ట్ సింగిల్ అదిరింది.

## నా నిర్ణయాలు నావే..



కమల్ హాసన్ కుమార్తెగా ఇండస్ట్రీకి పరిచయమైనా.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు నటి శ్రుతి హాసన్. త్వరలో 'కూలీ' చిత్రంతో పలకరించేందుకు సిద్ధమయ్యారు. సినిమా ప్రమోషనల్ ఇంటర్వ్యూలో తన కెరీర్ తొలినాళ్లను గుర్తుచేసుకున్నారు శృతి. ఒక్క సినిమాచేస్తే చాలనుకొని ఇండస్ట్రీకి వచ్చినట్టు చెప్పారు. "నా కెరీర్‌ను నాన్న సినిమాలతో పోల్చారు. నా దృష్టిలో పోలిక అనేదే ఒక అనవసరమైన విషయం. ఎవరి ప్రత్యేకతలు వాళ్లకుంటాయి. నేను ఒక్క సినిమాలో నటిస్తే చాలనుకొని వచ్చాను. నటిని కావాలనే ఆలోచనఎప్పుడూ లేదు. దర్శకత్వం, రచన అంటే ఇష్టం. నా కథలను నేనే ఎంపిక చేసుకుంటే దాన్ని. సంతకం చేసిన తర్వాత నాన్నతో చెప్పేదాన్ని. నా తల్లిదండ్రులు ఎప్పుడూ నా నిర్ణయాలను తప్పు పట్టలేదు. 'గబ్బర్ సింగ్'కంటే ముందు నేను తెలుగులో నటించిన రెండు సినిమాలు ఆదరణసొంతం చేసుకోలేదు. దీంతో నాపై ఐరన్ లెగ్ ముద్ర వేశారు. ఒక సినిమాలో హీరో, హీరోయిన్ ఇద్దరూ ఉంటారు. అది హిట్టయితే హీరో వల్ల అంటారు. ఫ్లాప్ అయిందంటే హీరోయిన్‌వల్ల అంటారు.ఆతర్వాత పవన్ సరసన'గబ్బర్ సింగ్'లో నటించాను.అది సూపర్‌హిట్ అయింది. నేను నటించిన '3' సినిమా ఆదరణ సొంతంచేసుకోలేదు. ఎంతో కష్టపడి అందులో నటించాను. అది హిట్ కానం దుకు ఇప్పటికీబాధగానే ఉంది. ఇప్పుడు విడుదలైతే బ్లాక్‌బస్టర్ హిట్టవుతుంది. అందులోని 'వై దిస్ కొలవెరి' పాటకంటే కూడా సినిమానే పెద్ద హిట్ అన్నారు శృతిహాసన్.

## కలిసిరాని ప్రయత్నం!



టాలీవుడ్‌లో రీ-ఎంట్రీకి చాలామంది ప్రయత్నాలు చేశారు, చేస్తున్నారు. కొందరికీ రీ-ఎంట్రీలో సాలిడ్ హిట్ పడుతుంది. కానీ, మరికొందరికీ రీ-ఎంట్రీ కలిసిరాలేదు. ఇటీవల టాలీవుడ్‌లో ముగ్గురు హీరోయిన్లు రీ-ఎంట్రీ ఇచ్చారు. ఏ ఒక్కరికీ సాలిడ్ కమ్ బ్యాక్ దక్కలేదు. మన్మధుడు, రాఘవేంద్ర చిత్రాల్లో హీరోయిన్‌గా నటించిన అన్షు ఇటీవల 'మజాకా' చిత్రంతో రీ-ఎంట్రీ ఇచ్చారు. కానీ, బాక్సాఫీస్ దగ్గర సినిమా ఫ్లాప్‌గా నిలిచింది. ఇక నితిన్ హీరోగా తెరకెక్కిన 'తమ్ముడు' సినిమాతో నటి లయ కూడా తన రీ-ఎంట్రీపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. కానీ, ఈ సినిమా కూడా డిజాస్టర్‌గా మిగిలింది. మరో హీరోయిన్ జెనీలియా 'జూనియర్' చిత్రంతో టాలీవుడ్‌లో రీ-ఎంట్రీ ఇచ్చారు. కానీ, ఈమెకూ ఈ సినిమాతో అనుకున్న గుర్తింపు రాలేదు. మొత్తానికి ముగ్గురు హీరోయిన్లు రీ-ఎంట్రీతో మంచి కమ్ బ్యాక్ ఇవ్వాలని చూసినా, వారికి బ్యాడ్ లక్ ఎదురైంది. మరి ఈ భామలు మున్ముందు మరిన్ని సినిమాలు చేస్తారా? లేదా? చూడాలి.

## కూలీనుంచి మరో విజువల్ ట్రీట్?



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న ది మోస్ట్ అవైటెడ్ చిత్రం 'కూలీ'. ఇప్పటికే మంచి వైబ్ వినిపిస్తోంది. సినిమాను దర్శకుడు లోకేష్ కనగరాజ్ డైరెక్ట్ చేస్తుండగా పూర్తి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రిలీజ్‌కు రెడీ అయింది. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ అంచనాలను అమాంతం పెంచేశాయి. తాజాగా ఈ సినిమా నుంచి మరో సాలిడ్ ట్రీట్ ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారట. ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్‌ను ఆగస్టు 2న జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఘనంగా నిర్వహించేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతోంది. ఈవెంట్‌లో ఓ సాలిడ్ విజువల్ ట్రీట్ ఇచ్చేందుకు మేకర్స్ సిద్ధమైనట్టు ఇండస్ట్రీ టాక్. విజువల్ ట్రీట్ ఏమై ఉంటుందా? అని అప్పుడే ఆసక్తి మొదలైంది. ఇక ఈ సినిమాలో అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, శ్రుతిహాసన్, అమీర్ ఖాన్ తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

## వార్-2లో ఆలియా?

ప్రస్తుతం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం'వార్ 2'. ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాలో కియారా అద్వానీ కథానాయిక. అయితే ఈ చిత్రంలో మరో బ్యూటీ కూడా భాగం కానున్నట్టు తెలుస్తోంది. "ఆల్ఫా'లో నటిస్తోన్న అలియా భట్ ఇందులో కామియోగా కనిపించనున్నట్టు ఎప్పటినుంచో వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా ఆమె పెట్టిన పోస్ట్ వాటికి బలాన్నిస్తోంది. "వార్ 2', 'ఆల్ఫా రెండు చిత్రాలు యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగానే రూపొందుతున్నాయి. పైగా 'ఆల్ఫా'లో ఆలియాకు గురువుగా హృతిక్ రోషన్ కనిపించనున్నట్టు గతంలో వైరలైంది. దీంతో వార్-2లో హృతిక్, ఆలియాకు మధ్య చిన్న సన్నివేశం ఉండనున్నట్టు తెలుస్తోంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను షేర్ చేసిన ఆలియా ఆసక్తికరమైన క్యాప్షన్ రాశారు. "అద్భుతంగా ఉండనుంది. ఆగస్టు 14న థియేటర్లలో కలుద్దాం' అని రాశారు. దీంతో అలియా కూడా ఇందులో అతిథి పాత్రలో కనిపిస్తుందా? అని చర్చించుకుంటున్నారు.



